

# నేటిధాత్రి®

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

బుధవారం 20-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 47 రూ॥ 6.00

# క్యాబినెట్ పునర్ వ్యవస్థీకరణకు రంగం సిద్ధం!




## •ఉండేదెవరో.. ఊడేదెవరో?

## •త్యాగాలకు సిద్ధం కావాలి.. కాంగ్రెస్ మళ్ళీ అధికారంలోకి రావాలి.

- •రాహుల్ గాంధీని ప్రధాని ని చేయాలి.
- •కాంగ్రెస్ దేశమంతా పూర్వ వైభవం చూడాలి.
- •తెలంగాణ నుంచే పునాదులు పడాలి.
- •క్యాబినెట్ కూర్పు తోనే బీజం పడాలి.
- •ఎంత మంది మంత్రులను మార్చుతారో అనే చర్చ జోరందుకున్నది!
- •ఎన్నికల క్యాబినెట్ కూర్పు అత్యవసరం!
- •చిన్న చితక పార్టీలు కూడా సమర నాదం మొగిస్తున్నాయి.
- •వాటి ప్రభావం కూడా ఎన్నికల మీద పడొచ్చు.
- •రేవంత్ సర్కార్ ఇరుకున పడొచ్చు. రాజకీయంగా ఇబ్బంది పడొచ్చు.



- •ఇటు కమల దళం కాచుకొని కూర్చుంది.
- •ఈసారి తెలంగాణ లో పాగా పక్కా అని ప్రచారం జోరుగా సాగిస్తోంది.
- •అమితాషా ఇక హైదరాబాద్ లో కూర్చుంటారన్న మాటలు బీజేపీ చెబుతోంది.
- •చాప కింద నీరులా బీజేపీ బలం పెంచుకుంటోంది.
- •ఎన్నికల నాటికి జనంలో సానుభూతి సంపాదించాలనుకుంటోంది.




- •ఎన్నికలకు రెండేళ్ల గడువే వుంది.
- •అటు కారు వేగంగా దూసుకొస్తోంది.
- •షెడ్డునుంచి బైటకు వచ్చేసింది.
- •ప్రజాసమస్యల మీద పరుగులు పెడుతోంది.

- •తేరుకొక పోతే మొదటికే మోసం రావొచ్చు.
- •మొహమాటానికి పోతే పాలన తెల్లారిపోవొచ్చు.
- •మళ్ళీ వచ్చే ఎన్నికల్లో గెలవాలంటే బలమైన క్యాబినెట్ అవసరం.
- •ప్రజలను ప్రభావితం చేసే ఎమ్మెల్యే లు అత్యవసరం.
- •జిల్లా రాజకీయాలను ప్రభావితం చేసే మంత్రులు కావాలి.
- •ఇంత కాలం ఎలాగో గడిచింది.. రెండేళ్లు ఎంతో క్రియాశీలకం.
- •మాటలే కాదు, చేతల మంత్రులు కావాలి.
- •సమిష్టి నాయకత్వం మరింత బలపడాలి.
- •ప్రభుత్వ పథకాలు విస్తృతంగా ప్రచారం చేయాలి.
- •ప్రజలకు చేరువ కావాలి..



- •మరో వైపు కవిత కత్తి పట్టుకొని యుద్దానికి సిద్ధమౌతోంది.
- •ప్రజా సమస్యలు అస్త్రాలుగా చేసుకొని కదన రంగంలోకి దుకాబోతోంది.
- •ఒక్క దెబ్బకు మూడు పిట్టలను కొట్టాలని చూస్తోంది.
- •కన్న తండ్రినే ఎదిరిస్తున్నప్పుడు, ఎవరినీ వదిలిపెట్టక పోవచ్చు.

## •రెండో సారి నేనే సిఎం అని చెప్పిన రేవంత్ శపదం నెరవేరాలి.

## •మరోసారి తెలంగాణ లో కాంగ్రెస్ జెండా ఎగరాలి.

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణలో మంత్రి వర్గ పునర్ వ్యవస్థీరణ జరగనుందా? మంత్రి వ ర్గంలో కొన్ని మార్పులు చేర్పులు జరగనున్నాయా? కొంత మంది మంత్రులకు ఉద్వాసన తప్పదా? ఎంత మందిని సాగనంపుతారు? ఎంత మంది పదువుల్లో కొనసాగుతారు? ఎంత మంది పార్టీ బాద్యతలు చేపట్టాల్సి వుంటుంది. మంత్రులుగా పనిమంతులు ఎంత మంది? మంత్రి పదవుల్లో వున్నా న్యాయం చేయని వాళ్లెంత మంది? పార్టీ భవిష్యత్తుకు ఉపపయోగపడే వాళ్లు ఎంత మంది? కొత్తగా చేర్చుకోబోయేవారు ఎంత బలవంతులు? పార్టీ ఇచ్చిన హామీల మేరకు భర్తీ చేస్తారా? లేక ప్రస్తుత పరిస్దితులకు తగ్గట్టు మంత్రి వర్గ కూర్పును చేపడతరా? ఇలా అనేక ప్రశ్నలు కాంగ్రెస్ నాయకుల ముందున్నాయి. ఎట్టిపరిస్దితుల్లోనూ క్యాబినేట్ విస్తరణ వుంటుంది. ఆ విస్తరణతోపాటు పునర్ వ్యవస్ధీకరణ వుంటుంది. ఇది డిల్లీ వర్గాల నుంచి అందుతున్న విశ్వసనీయమైన సమచారం. తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ అదికారంలోకి రావాలి. రెండోసారి సిఎం. రేవంత్ రెడ్డి పాలన జరగాలి. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవాలి. రాహుల్ గాంధీ ప్రదాని కావాలి. ఇదీ సిఎం. రేవంత్‌రెడ్డి లక్ష్యం. ఆ లక్ష్యం కోసం ముందుకు సాగాలంటే పార్టీ, ప్రభుత్వం మరింత బలంగా మారాలి. అందుకోసం నాయకులు కష్టపడాలి. కొంత మంది నాయకులు త్యాగాలకు సిద్దపడాలి. మళ్లీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ పదవులు పొందాలంటే కొంత సిఎం. రేవంత్ ఆలోచనలకు తగ్గట్టు పనిచేయాలి. అప్పుడు మరో ఐదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వం వుంటుంది. అనుకున్నట్లుగానే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ అనుకూల పవనాలు వీస్తున్నాయి. కేరళ లాంటి రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనంత మెజార్టీ కాంగ్రెస్ సొంతం చేసుకున్నది. అంటే ప్రజల ఆలోచనల్లో పెద్దఎత్తున మార్పు వస్తున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇది దేశ వాప్తంగా కూడ జరగాలన్న లక్ష్యంతో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలి. కాంగ్రెస్‌కు పూర్వ వైభవం రావాలి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 50 సంవత్సరాల పాటు ఎదురు లేకుండా పాలించిన కాంగ్రెస్‌కు ఒక్కసారిగా కుదుపుకు లోనైంది. గతంలో ఎన్నడూ చూడని పరిస్దితికి చేరుకున్నది. 2014 ఎన్నికల నుంచి ఇప్పటి వరకు మనుగడ కోసం పోరాటం చేయాల్సి వస్తోంది. ఒకప్పుడు శాసించిన స్దాయిలో వున్న కాంగ్రెస్ ఇప్పుడు సీట్లు ప్రాంతీయ పార్టీలను యాచించాల్సి వస్తోంది. ప్రాంతీయ పార్టీలను బతికించాల్సి వస్తోంది. తాను చస్తూ, ఇతరులను బతికించే త్యాగం చేయాల్సి వస్తుంది. దాని వల్ల అటు ప్రాంతీయ పార్టీలకు లాభం జరగడం లేదు. కాంగ్రెస్‌కు ఏమాత్రం మేలు చేకూరడం లేదు. అలా ఎంత త్యాగం చేసినా ప్రాంతీయ పార్టీల్లో విశ్వాసం లేదు. కాంగ్రెస్‌ను గెలిపించాలన్న కృతజ్ఞత ప్రాంతీయ పార్టీలకు అసలే లేదు. పరిస్దితులు అనుకూలిస్తే వేవేే రాజ్యమేలాలని ప్రాంతీయ పార్టీలు చూస్తున్నాయి. వాటికి జీవం పోస్తున్న కాంగ్రెస్ అదికారంలో కూర్చోబెట్టాలనుకోవడం లేదు. దాంతో కాంగ్రెస్ చేస్తున్న త్యాగానికి అర్ధం లేకుండాపోతోంది. విలువ అసలే లేకుండా పోతోంది. అయినా కాంగ్రెస్‌కు దేశ వ్యాప్తంగా పటిష్టమైన యంత్రాంగం వుంది. దేశంలో ప్రతి ఊరిలోనూ ఓటు బ్యాంకు వుంది. దశాబ్దాలుగా అది చెక్కు చెదరకుండా వుంది. దాన్ని కాపాడుకోవడంతోపాటు, ఇంకాస్త ఓటు బ్యాంకు పెంచుకుంటే చాలు. అది మర్చిపోయి ప్రాంతీయ పార్టీలను శరణు కోరడం, వాటికి బలం పెంచడం కాంగ్రెస్‌కు మొదటికే మోసం వస్తోంది. అందుకే కాంగ్రెస్ నాయకులు కూడా కొన్ని త్యాగాలకు సిద్దమైతే దేశంలో కాంగ్రెస్ మళ్లీ పుంజుకోవడం తెలంగాణ నుంచే మొదలౌతుంది. వచ్చే ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చాలు. దక్షిణాదిన కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా మారుతుంది. ఉత్తరాదిన ఎంతో కొంత బలపడేందుకు వీలు కల్గుతుంది. మొత్తం మీద కేంద్రంలో అధికారం చేపట్టేందుకు మార్గం సుగమమౌతుంది. వచ్చే ఏడాది ఉత్తర ప్రదేశ్ లాంటి రాష్ట్రాల ఎన్నికలు వున్నాయి. ఆ ఎన్నికల్లో ఇతర పార్టీలతో పొత్తులు లేకుండా ఒంటరిపోరుకు సిద్దమైతే చాలు కాంగ్రెస్‌కు మంచి రోజులు వచ్చినట్లే. ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్ మెరుగైన సీట్లు సాధిస్తే చాలు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ దూసుకుపోవడం ఖాయం. అలా దక్షినాధి, ఉత్తరాధి నుంచి ఓట్లను సునామీలా సంపాదించొచ్చు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేయవచ్చు. అందుకోసం తెలంగాణలో మళ్లీకాంగ్రెస్‌రావాలి. అందుకే యుద్ద ప్రాతిపదికన మంత్రి వర్గ విస్తరణ, పునర్ వ్యవస్ధీకరణ, శాఖల మార్పు, కొత్త వారితో కూర్పు అన్నీ ఏక కాలంలో చేయాలని సిఎం. రేవంత్ రెడ్డి గట్టినా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌ను గెలిపించి, రెండోసారి తానే సిఎం. అవుతానని రేవంత్‌రెడ్డి అంటున్నారంటే ఆయన ఆత్మ విశ్వాసానికి అందరూ జేజేలు కొట్టాల్సిందే. అంతే కాదు అది కూడా కాంగ్రెస్ పార్టీలో ఆ మాట మాట్లాడడం అంటే ఎంతో ధైర్యం కావాలి. అదిష్టానం నుంచి పూర్తి మద్దతు కావాలి. అలా పార్టీ పెద్దలను మద్దతు లేకుండా ఏ కాంగ్రెస్ నాయకుడు ఆ మాట చెప్పలేరు. ఈ లెక్కన సిఎం. రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పూర్తి స్వేచ్ఛను ఇచ్చిందనే అనుకోవాలి. అందుకే ఆయన పదే పదే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నారు. కాంగ్రెస్‌లో లుకలుకలు లేవని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఎవరూ సిఎం. పదవి మీద ఆశలు పెట్టుకోవద్దనే సంకేతాలు బలంగా పంపుతున్నారు. పార్టీకి ఇబ్బందికరమైన పరిస్దితులు తేవొద్దని పరోక్షంగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించుకునే బాధ్యతనాది అని మంత్రులకు సైతం ఆయన చెప్పకనే చెబుతున్నారు. నిజం చెప్పాలంటే తెలంగాణలో కాంగ్రెస్‌కు బ్రాండ్‌గా సిఎం. రేవంత్ రెడ్డి మారిపోయారు. కాంగ్రెస్ అంటే రేవంత్, రేవంత్ అంటే కాంగ్రెస్ అన్నంతగా ఆయన పార్టీని శాసించే స్ధాయికి చేరుకున్నారు. అంతలా పార్టీ అధిష్టానానికి సిఎం. రేవంత్ నమ్మకం కల్గించారు. అందుకే సిఎం. రేవంత్‌రెడ్డి నిర్ణయాలను అదిష్టానం కూడా స్వాగతిస్తోంది. పూర్తి స్వేచ్ఛను కల్పిస్తోంది. రేవంత్ రెడ్డి పిపిసి. అధ్యక్షుడు కావడానికి ఆనాడు పార్టీ పెద్దలను ఎలా కన్విన్స్ చేయగలిగారో తెలియంది కాదు. ఇప్పుడు అంతకు మంచి ఆయన పార్టీ పెద్దలను భరోసా కల్పిస్తున్నారు. ఈ మూడేళ్ల కాలంలో కూడా అంత తానై పాలన సాగిస్తున్నారు. ఎన్నికల ముందు మూడేళ్ల పాటు అన్నీ తానై పార్టీని నడిపించారు. పార్టీలో ఆనాడు ఎదురైన సమస్యలను అలవోగకగా అధిగమిస్తూ వచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుల నుంచి ఎన్ని అవరోధాలు ఎదురైనా సరే వాటిని చిరునవ్వుతో ఎదుర్కొన్నారు. నాయకులందరినీ ఏకతాటిపైకి తెచ్చారు. ఏ చిన్న అలజడి వచ్చినా ప్రతి కుటుంబంలో కలతలు కామన్ అనేలా చెప్పుకుంటూ వచ్చారు. అటు ఇంట, ఇటు బైట రాజకీయాలను సమర్ధవంతగా ఎదుర్కొన్నారు. నాడు కేసిఆర్‌కు నిద్రలేకుండా చేశారు. పార్టీ నాయకులను తన అదుపాజ్ఞలో పెట్టుకుంటూ వచ్చారు. కోవర్టులకు హెచ్చరికలు జారీ చేశారు. ఎవరూ పనిచేయకపోయినా సరే తన రాజకీయ వ్యూహాలను అమలు చేశారు. పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అనేక ప్రయత్నాలు చేశారు. ఉద్యమాలు, పోరాటాలు, జైలుజీవితాలు కూడా అనుభవించారు. ప్రజల్లో ప్రశ్నించే గొంతుక అనే పేరు సార్ధకం చేసుకున్నారు. ప్రజలకు చేరువయ్యారు. ప్రజా గొంతుకయ్యారు. నాడు బిఆర్‌ఎస్ పాలనా వైఫల్యాలను, అవినీతిని, ఆశ్రిత పక్షపాతాన్ని చీల్చి చెండాడారు. ప్రజల్లో బిఆర్‌ఎస్ అంటే హేయ్య భావం కలిగేలా చేశారు. కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకం కలిగేలా రాజకీయం చేశారు. ఆరు గ్యారెంటీలు ప్రకటించారు. బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. సిఎం అయిన తర్వాత ప్రజా రంజక పాలన సాగిస్తున్నారు. ప్రతిపక్షాల హడావుడి తప్ప ప్రజల్లో ఎలాంటి వ్యతిరకత లేదు. ఇలాంటి సమయంలో మళ్లీ పార్టీని అధికారంలోకి తెచ్చుకోలేకపోతే ఐదేళ్ల సంక్షేమ పాలనకు అర్ధం లేకుండాపోతుంది. అందుకే ఎన్నికల క్యాబినేట్ కూర్పు చేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఎన్నికల క్యాబినేట్ రూపకల్పన జరుగుతోంది. కొంత మంది మంత్రులు త్యాగాలు చేయాల్సిన సమయం కూడా వచ్చింది. పార్టీ కోసం ఆ నాయకులు పని చేసే తరుణం వచ్చింది. మళ్లీ కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చే బాధ్యత అందరూ తీసుకోవాల్సిన అవసరం వుంది.





# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక



బుధవారం 20-05-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 47 రూ॥ 6.00






# జలమండలి కార్యాలయంలో బయటపడ్డ అవినీతి తిమింగళం

- ఏసీబీ వలలో జలమండలి జనరల్ మేనేజర్
- రూ.100 కోట్లకు పైగా ఆస్తులు గుర్తింపు
- కోటి రూపాయలకు పైగా నగదు స్వాధీనం
- కేజీకి పైగా బంగారం, ఫ్లాట్లు, భూములు వెలుగులోకి

హైదరాబాద్, నేటిధాత్రి:

హైదరాబాద్ జలమండలిలో భారీ అవినీతి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) రెడ్ హిల్స్ విభాగం జనరల్ మేనేజర్ ఎస్.ఎల్. కుమార్‌కు సంబంధించిన ఆస్తులపై తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) మంగళవారం విస్తృత స్థాయిలో సోదాలు నిర్వహించింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసి ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

కుమార్‌తో పాటు ఆయన బంధువులకు సంబంధించిన మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్‌లోని మల్లాపూర్ నివాసంతో పాటు బంధువుల ఇళ్లు, ఇతర ఆస్తుల వద్ద కూడా సోదాలు కొనసాగుతున్నాయి. ఏసీబీ ప్రత్యేక బృందాలు ఉదయం నుంచి విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి.

### కుప్పలుగా నగదు.. ఆశ్చర్యానికి గురైన అధికారులు

సోదాల సందర్భంగా ఇంట్లో భారీగా నగదు, బంగారం, ఆస్తుల పత్రాలు బయటపడినట్లు అధికారులు గుర్తించారు. ఇంట్లో లభించిన నగదు కట్టలను చూసి అధికారులు ఆశ్చర్యానికి గురయ్యారని సమాచారం. నగదు లెక్కింపు కోసం ప్రత్యేక కౌంటింగ్ యంత్రాలను వినియోగించారు.

### ప్రాథమికంగా ఇప్పటివరకు గుర్తించిన వివరాలు ఇలా ఉన్నాయి:

నగదు: సుమారు రూ.1.05 కోట్ల నుంచి రూ.1.10 కోట్ల వరకు
బంగారు ఆభరణాలు: సుమారు 1 నుంచి 1.5 కిలోల వరకు
హైదరాబాద్‌లో గేటెడ్ కమ్యూనిటీల్లో 3 ఫ్లాట్లు
నగర పరిసరాల్లో 6 ఓపెన్ ప్లాట్లు
నిజామాబాద్ జిల్లాలో సుమారు 3 ఎకరాల భూమి
ఇతర ప్రాంతాల్లో అదనపు ఆస్తుల పత్రాలు, విలువైన వస్తువులు గుర్తింపు
రూ.100 కోట్లకు పైగా ఆస్తుల అనుమానం

ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం మొత్తం ఆస్తుల విలువ రూ.100 కోట్లకు పైగా ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. అయితే పూర్తి లెక్కలు ఇంకా వెలుగులోకి రావాల్సి ఉందని, సోదాలు కొనసాగుతున్నాయని ఏసీబీ వర్గాలు తెలిపాయి.

### బ్యాంకు లాకర్లపై ఏసీబీ దృష్టి

కుమార్‌కు సంబంధించిన బ్యాంకు లాకర్లను కూడా పరిశీలించేందుకు అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. లాకర్లు తెరిచిన తర్వాత మరిన్ని ఆస్తులు బయటపడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. పూర్తి సోదాలు ముగిసిన అనంతరం సమగ్ర నివేదిక విడుదల చేసే అవకాశం ఉంది.




## తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగాల గరిష్ఠ వయోపరిమితి పెంపు

హైదరాబాద్, నేటిధాత్రి:

ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులకుతెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగాలకు గరిష్ఠ వయోపరిమితిని 34 ఏళ్ల నుంచి 44 ఏళ్లకు పెంచింది. గతంలోనే వయోపరిమితిని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా ఆ సడలింపును మరో ఏడాది పొడిగించింది. ఈ మేరకు తాజాగా జీవో జారీ చేసింది.

ఈ వయోపరిమితి సడలింపు ప్రత్యక్ష ఉద్యోగ నియామకాలకు వర్తిస్తుందని ప్రభుత్వం తెలిపింది. అయితే యూనిఫామ్ సర్వీసులకు సడలింపు వర్తించదని పేర్కొంది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో లక్షలాది మందికి ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలు రాసేందుకు అర్హత లభించే అవకాశం ఉంది.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



- ఉద్యోగులు, పెన్షనర్ల కోసం ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు
- ఈ నెల 31లోపు పోర్టల్‌లో వివరాల నమోదు తప్పనిసరి
- ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు కొత్త విధానం
- కుటుంబ సభ్యుల వివరాలు కూడా సమర్పించాలని ఆదేశాలు

హైదరాబాద్, నేటిధాత్రి:

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన పెన్షనర్లకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్తగా "ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్" ఏర్పాటు చేసింది. ఈ కొత్త హెల్త్ స్కీమ్ అమలు కోసం రాష్ట్ర ఆర్థిక శాఖ అన్ని ప్రభుత్వ శాఖలకు అత్యవసర ఆదేశాలు జారీ చేసింది.

ఈ పథకం ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య భద్రత కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది. ఉద్యోగులకు ఆరోగ్య సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

### ఉద్యోగుల పూర్తి సమాచార సేకరణకు ప్రత్యేక డ్రైవ్

రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల పూర్తి వివరాలను సేకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. ఫైనాన్స్ శాఖ సూచనల ప్రకారం ప్రతి ఉద్యోగి,

04 లో

## యుద్ధ ప్రాతిపదికన పాలమూరు-రంగారెడ్డి భూసేకరణ

- వీలైనంత త్వరగా సేకరణ జరగాలని ఆదేశం
- ప్రజాప్రతినిధులతో ప్రాజెక్టులపై సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్, నేటిధాత్రి:

పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను దగ్గరుండి యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులు, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి కూడా వీలైనంత త్వరగా భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ నిధుల విషయంలో

04 లో




## 'అర్చకుడి ఆవేశం.. ఎండోమెంట్ అధికారులపై దాడుల వరద..?"

- దేవాలయాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులకు భద్రత కరువా..?
- నోటీసు ఇచ్చారనే కోపంతో దేవాలయ ప్రాంగణంలో హంగామా చేశారా..?
- కుర్చీలు విరగ్గొట్టి బెదిరింపులకు దిగారన్న ఆరోపణలు...
- ఘటన బయటకు రాకుండా 'మేనేజ్' చేసే ప్రయత్నాలా..?

12 లో



## ముంబైలో భారీ కుల్చివేతలు

### బాంద్రా ఈస్ట్‌లో 400 అక్రమ కట్టడాల తొలగింపు



- హైకోర్టు ఆదేశాలతో రంగంలోకి అధికార యంత్రాంగం
- రైల్వే భూములపై భారీ ఆక్రమణలు
- భారీ పోలీసు బందోబస్తుతో కొనసాగుతున్న చర్యలు

ముంబై, నేటిధాత్రి:

ముంబైలోని బాంద్రా ఈస్ట్ ప్రాంతంలో రైల్వే భూములను ఆక్రమించి నిర్మించిన సుమారు 400 అక్రమ కట్టడాల కూల్చివేత ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది. బాంబే హైకోర్టు ఆదేశాల మేరకు ఈ భారీ కూల్చివేత కార్యక్రమాన్ని వెస్ట్రన్ రైల్వే అధికారులు, ముంబై పోలీసుల సమన్వయంతో చేపట్టారు.

ఈ కూల్చివేత కార్యక్రమానికి సంబంధించి అధికారులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా వందలాది మంది పోలీసు సిబ్బందిని మోహరించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు సీనియర్ అధికారులు కూడా సంఘటనా స్థలంలోనే ఉండి చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

### ముందస్తు నోటీసుల తర్వాతే చర్యలు

రైల్వే భూములను అనధికారికంగా ఆక్రమించి అనేక సంవత్సరాలుగా కొందరు నివాస గృహాలు, చిన్న

04 లో

## దేశంలో రొయ్యల మార్కెటింగ్ పెంచాలి!

### రైతు పండిస్తే మార్కెట్ లేదు!



- పంటల నుంచి విలువ ఆధారిత ఉత్పత్తుల దాకా వెనుకబాటు
- ఆక్వా రైతులపై పెరుగుతున్న సంక్షోభం
- సైన్యం మెనూలో ఆక్వా - మంచి ఆలోచన
- ట్రంప్ సుంకాలతో రొయ్యల రంగానికి దెబ్బ
- ఎగుమతులపై భారీ ప్రభావం
- ఫీడ్ కంపెనీల ఏకపక్ష నిర్ణయాలు
- పెరుగుతున్న సాగు వ్యయం - తగ్గుతున్న లాభాలు
- ప్రభుత్వ చర్యలు సరిపోతున్నాయా?
- దేశీయ మార్కెట్ విస్తరణే పరిష్కారం
- ప్రజల ఆహారంలో చేపలు, రొయ్యలకు స్థానం కల్పించాలి
- రైతు పంటలకు బలమైన మార్కెటింగ్ వ్యవస్థ అవసరం

12 లో



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



బుధవారం 20-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 47 రూ॥ 6.00


# అక్షర ప్రగతి పథంలో

## నేటిధాత్రి






పదునైన అక్షరం, చైతన్యవంతమైన భావం ఈ సమాజానికి అవసరమని, కలం, కాగితం చేత పట్టుకొని **"నేటిధాత్రి"** పత్రిక ప్రయాణం ప్రారంభించి **"22 వసంతాలు".**

తెలంగాణా ఉద్యమాన్ని తన భుజాల మీద మోస్తూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగుతోంది. ఉద్యమం కోసం **"నేటిధాత్రి"** తనకు తాను సర్వస్వం త్యాగం చేసింది.

తెలంగాణా కోసం, ఆత్మ గౌరవం కోసం, తెలంగాణ ఆస్తిత్వం కోసం **"నేటిధాత్రి"** అక్షర పోరాటం ముందుండి చేసింది. ఇప్పుడు తెలంగాణ వికాసం కోసం సాగుతోంది. ప్రజా గొంతుకై నిటారుగా నిలబడుతోంది.

అందుకు **"నేటిధాత్రి"** కోసం ఎందరో **ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, సన్నిహితులు, సమాజ సేవకులు, మేధావులు, వ్యాపారులు, అధికారులు** ఇలా అన్ని రంగాలకు చెందిన సేవాతత్పరులు చేయూతనందిస్తూ వచ్చారు. వాళ్లందరికీ అక్షరాభివందనాలు, కృతజ్ఞతలు.

ఈ మీ సహకారం ఎల్లప్పుడూ ఉండాలని **"నేటిధాత్రి"** పత్రిక **22 వసంతాల** సందర్భంగా మీ అందరి సహాయ, సహకారాలతో మరింత ముందుకు సాగేలా ఆశీర్వదించాలని...

**అక్షర వేడుకతో...**

మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
CEO, నేటిధాత్రి9 TV
డైరెక్టర్, ధాత్రి గ్రూప్స్

మీ
**కట్టా రాఘవేందర్ రావు**
చీఫ్ ఎడిటర్ - నేటిధాత్రి
CEO, ధాత్రి గ్రూప్స్



# ముంబైలో భారీ కూల్చివేతలు

## బాంద్రా ఈస్ట్‌లో 400 అక్రమ కట్టడాల తొలగింపు

- హైకోర్టు ఆదేశాలతో రంగంలోకి అధికార యంత్రాంగం
- రైల్వే భూములపై భారీ ఆక్రమణలు
- భారీ పోలీసు బందోబస్తుతో కొనసాగుతున్న చర్యలు

ముంబై, నేటిధాత్రి:
ముంబైలోని బాంద్రా ఈస్ట్ ప్రాంతంలో రైల్వే భూములను ఆక్రమించి నిర్మించిన సుమారు 400 అక్రమ కట్టడాల కూల్చివేత ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది. బాంబే హైకోర్టు ఆదేశాల మేరకు ఈ భారీ కూల్చివేత కార్యక్రమాన్ని వెస్ట్రన్ రైల్వే అధికారులు, ముంబై పోలీసుల సమన్వయంతో చేపట్టారు.
ఈ కూల్చివేత కార్యక్రమానికి సంబంధించి అధికారులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా వందలాది మంది పోలీసు సిబ్బందిని మోహరించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు సీనియర్ అధికారులు కూడా సంఘటనా స్థలంలోనే ఉండి చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

**ముందస్తు నోటీసుల తర్వాతే చర్యలు**

రైల్వే భూములను అనధికారికంగా ఆక్రమించి అనేక సంవత్సరాలుగా కొందరు నివాస గృహాలు, చిన్న వ్యాపార కేంద్రాలు, తాత్కాలిక నిర్మాణాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఆక్రమణదారులకు ఇప్పటికే పలుమార్లు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ ఆక్రమణలు తొలగించకపోవడంతో న్యాయస్థానం ఆదేశాల ప్రకారం ఈ చర్యలు చేపట్టినట్లు వివరించారు.

**ఉద్రిక్త పరిస్థితులపై అధికారుల అప్రమత్తత**

కూల్చివేతల నేపథ్యంలో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావించారు. దీనితో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

**ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని బాధితుల విజ్ఞప్తి**

మరోవైపు అక్కడ నివసిస్తున్న కొన్ని కుటుంబాలు తమకు ప్రత్యామ్నాయ నివాస ఏర్పాట్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు సమాచారం. కొందరు నివాసితులు తాము ఎన్నో సంవత్సరాలుగా అక్కడే నివసిస్తున్నామని, ప్రత్యామ్నాయ వసతి లేకుండా కూల్చివేతలు చేపట్టడం ఇబ్బందికరమని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది.

**అభివృద్ధి పనులకు ఆటంకమే కారణం**

వెస్ట్రన్ రైల్వే అధికారులు మాట్లాడుతూ, రైల్వే భూముల రక్షణతో పాటు భవిష్యత్ అభివృద్ధి పనులకు ఆటంకాలు తొలగించే లక్ష్యంతో ఈ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రైల్వే ప్రాజెక్టులు, రవాణా మౌలిక సదుపాయాల విస్తరణకు ఆక్రమణలు అడ్డంకిగా మారుతున్నాయని పేర్కొన్నారు.

**దశలవారీగా కొనసాగనున్న కూల్చివేతలు**

ఈ కూల్చివేత ప్రక్రియ దశలవారీగా కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. మిగిలిన ఆక్రమణలపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలను అరికట్టేందుకు ఇటువంటి చర్యలు మరింత కఠినంగా కొనసాగనున్నాయని అధికారులు స్పష్టం చేశారు.

# నగరంలో వరుస అత్యాచారాలు



- సినిమా షూటింగ్ పేరుతో మాయమాటలు
- యువతిపై ఇద్దరు యువకుల అత్యాచారం
- బీటెక్ స్టూడెంట్‌పై తోటి స్టూడెంట్ అత్యాచారం

హైదరాబాద్, నేటిధాత్రి:
నగరంలో దారుణాలు వెలుగు చూస్తున్నాయి. అమ్మాయిలను మోసం చేసి అత్యాచారాలు చేస్తున్నారు. కేసులు నమోదవుతున్నా భయం లేకుండా తెగిస్తున్నారు. సికింద్రాబాద్‌లో ఓ యువతిపై ఇద్దరు యువకులు రెండు రోజుల పాటు అత్యాచారం సాగించారు. ఇబ్రహీంపట్నంలో ఓ బీటెక్ విద్యార్థినిపై తోటి విద్యార్థి అత్యాచారం చేశాడు. వివరాల్లోకి వెళితే... సినిమా షూటింగ్ ఆశ చూపి ఓ యువతిపై ఇద్దరు యువకులు లైంగిక దాడికి పాల్పడటం తీవ్ర కలకలం రేపుతోంది. జూబ్లీహిల్స్ మెట్రో స్టేషన్ సమీపంలో ఇద్దరు యువతులు నివసిస్తున్నారు. సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారిలో ఓ యువతికి సినిమా షూటింగ్ ఉందంటూ యువకుడు మాయమాటలు చెప్పి నమ్మించాడు. సినిమా షూటింగ్ అనడంతో నమ్మిన యువతి.. యువకుడితో కలిసి సికింద్రాబాద్‌కు వెళ్లింది. సికింద్రాబాద్‌లోని గదికి తీసుకెళ్లిన యువకుడు.. తన స్నేహితుడితో కలిసి యువతిపై రెండు రోజుల పాటు లైంగిక దాడికి పాల్పడ్డాడు. నిందితులు ఈ నెల 16న ర్యాపిడో బుక్ చేయించి తిరిగి యువతిని ఇంటికి పంపించారు. బాధితురాలి శరీరంపై గాయాలు ఉండటంతో స్నేహితురాలు ఆమెను గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించింది. అక్కడ వైద్యులు ఏం జరిగిందని ప్రశ్నించగా.. లైంగిక దాడి జరిగిన విషయాన్ని బాధితురాలు చెప్పింది. ఈ ఘటనపై బాధితురాలు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో ఇద్దరు గుర్తుతెలియని యువకులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇకపోతే ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. మద్యం తాగించి బీటెక్ చదువుతున్న యువతిపై తోటి విద్యార్థి అత్యాచారం చేశాడు. దీంతో బాధితురాలు ఇబ్రహీంపట్నం పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు ఉడుతల విజయ్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని రిమాండ్‌కు తరలించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్‌కు చెందిన ఉడుతల ఉదయ్.. ఇబ్రహీంపట్నం సమీపంలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. మే 14వ తేదీన తనతో పాటు చదువుతున్న యువతిని టీ తాగుదామని ఆహ్వానించాడు. ఇద్దరూ కారులో దిల్‌సుఖ్‌నగర్‌కు వెళ్లారు. టీ తాగిన అనంతరం తిరుగు ప్రయాణంలో ఉడుతల విజయ్ మద్యం కొనుగోలు చేశాడు. ఆ తర్వాత బీడీఎస్ రోడ్డులోని నిర్మానుష్య ప్రాంతానికి కారులో ఆ యువతిని తీసుకెళ్లాడు. విద్యార్థినితో అతడు మద్యం తాగించాడు. మత్తులో ఉన్న ఆమెను తన గదికి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. దీంతో ఇబ్రహీంపట్నం పోలీసులకు యువతి ఫిర్యాదు చేసింది. దీంతో ఉడుతల ఉదయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. యువతిని వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## వర్ధన్నపేట మండల ఉపసర్పంచుల ఫోరమ్

# నూతన కార్యవర్గం ఎన్నిక



వర్ధన్నపేట, నేటిధాత్రి:
వర్ధన్నపేట మండల పరిధిలోని 18 గ్రామాల ఉపసర్పంచులు మంగళవారం వర్ధన్నపేటలో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో మండల ఉపసర్పంచుల సంఘం (ఫోరమ్) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
?మండల ఉపసర్పంచుల సంఘం అధ్యక్షులుగా కట్ర్యాల గ్రామ ఉపసర్పంచ్ నాంపల్లి రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా మ్యాకల దేవేందర్, భూక్య తిరుపతి, మండల కార్యదర్శిగా ఆగపాటి రాజు, ప్రధాన కార్యదర్శిగా మంద రవి, కోశాధికారిగా మెరుగు రమేష్, సలహాదారుగా సంకినేని గంగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ఉపసర్పంచులు కుళ్ల రాజేష్, గొలుసుల మహేందర్, ఎస్.కె. మదార్, బుక్య బుజ్జి, చోల్లేటి యాదగిరి, చెన్ని ఎల్లయ్య, సొల్తి స్రవంతి, అరుణ్ స్రవంతి, కునూర్ సుదర్శన్, జోగుల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం అధ్యక్షుడు రవి మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి, ఉపసర్పంచుల సమస్యల పరిష్కారానికి అందరం సమిష్టిగా కృషి చేస్తామని అన్నారు.

## మంత్రి పొంగులేటిని, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని కలిసిన

# నల్లబెల్లి సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్





- నల్లబెల్లి గ్రామానికి అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి
- రెండో విడతలో గ్రామానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని వినతి
- పలు సంక్షేమ అంశాలపై మంత్రులతో చర్చ

హైదరాబాద్, నేటిధాత్రి:
నల్లబెల్లి గ్రామ అభివృద్ధి, గ్రామ ప్రజల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ తెలంగాణ ప్రభుత్వ మంత్రులను మర్యాదపూర్వకంగా కలిశారు.
మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా రెండో విడతలో చేపట్టనున్న ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో నల్లబెల్లి గ్రామానికి అధిక సంఖ్యలో ఇళ్లు కేటాయించాలని కోరారు. గ్రామంలో అర్హులైన పేద కుటుంబాలు అధిక సంఖ్యలో ఉన్నందున ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.
అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సంబంధించిన సంక్షేమ అంశాలు, ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించినట్లు సమాచారం.
నల్లబెల్లి గ్రామ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వ సహకారాన్ని మరింతగా తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జక్కి అనిత శ్రీకాంత్ పేర్కొన్నట్లు తెలిసింది. గ్రామ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు పూర్తిస్థాయిలో చేరేలా కృషి కొనసాగిస్తామని తెలిపారు.

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

- ఉద్యోగులు, పెన్షనర్ల కోసం ఎంప్లాయీస్ హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు
- ఈ నెల 31లోపు పోర్టల్‌లో వివరాల నమోదు తప్పనిసరి
- ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు కొత్త విధానం
- కుటుంబ సభ్యుల వివరాలు కూడా సమర్పించాలని ఆదేశాలు



హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన పెన్షనర్లకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్తగా "ఎంప్లాయీస్ హెల్త్ కేర్ ట్రస్ట్" ఏర్పాటు చేసింది. ఈ కొత్త హెల్త్ స్కీమ్ అమలు కోసం రాష్ట్ర ఆర్థిక శాఖ అన్ని ప్రభుత్వ శాఖలకు అత్యవసర ఆదేశాలు జారీ చేసింది.
ఈ పథకం ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య భద్రత కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది. ఉద్యోగులకు ఆరోగ్య సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

**ఉద్యోగుల పూర్తి సమాచార సేకరణకు ప్రత్యేక డ్రైవ్**

రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల పూర్తి వివరాలను సేకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. ఫైనాన్స్ శాఖ సూచనల ప్రకారం ప్రతి ఉద్యోగి, పెన్షనర్ తమ వ్యక్తిగత వివరాలతో పాటు కుటుంబ సభ్యుల సమాచారాన్ని కూడా తప్పనిసరిగా సమర్పించాలని స్పష్టం చేసింది.
భార్య లేదా భర్త, పిల్లలు, ఆధారపడిన కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ సమాచారం భవిష్యత్తులో ఆరోగ్య సేవల నిర్వహణ, వైద్య చికిత్సలు, క్యాష్‌లెస్ వైద్య సేవల అమలుకు ఉపయోగపడనుంది.

**మే 31లోపు వివరాలు నమోదు చేయాలి**

అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమ పరిధిలోని ఉద్యోగుల వివరాలను మే 31వ తేదీలోపు సంబంధిత పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. నిర్ణీత గడువులోపు సమాచారం నమోదు చేయని పక్షంలో భవిష్యత్తులో ఆరోగ్య పథకాల ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

**వేగవంతమైన వైద్య సేవలే లక్ష్యం**

ప్రస్తుతం అమల్లో ఉన్న వైద్య పథకాలలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కొత్త విధానాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో ఉద్యోగులు, పెన్షనర్లు త్వరితగతిన వైద్య సేవలు పొందేలా చర్యలు తీసుకుంటోంది.

**ఉద్యోగ సంఘాల స్వాగతం**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఉద్యోగ సంఘాలు స్వాగతిస్తున్నాయి. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వారు అభిప్రాయపడుతున్నారు. కొత్త హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో ఉద్యోగులు, పెన్షనర్లకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# యుద్ధ ప్రాతిపదికన పాలమూరు-రంగారెడ్డి భూసేకరణ

- వీలైనంత త్వరగా సేకరణ జరగాలని ఆదేశం
- ప్రజాప్రతినిధులతో ప్రాజెక్టులపై సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్, నేటిధాత్రి:
పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను దగ్గరుండి యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులు, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి కూడా వీలైనంత త్వరగా భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ నిధుల విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు.
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో సమావేశమయ్యారు. ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి సీఎం కీలక సూచనలు చేశారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.
ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై జిల్లా మంత్రులు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘా రెడ్డి, రాకేశ్ రెడ్డి, వంశీకృష్ణ, వీర్లపల్లి శంకరయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పాల్గొన్నారు.



# పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యం

హైదరాబాద్, నేటిధాత్రి:
పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దేవాదుల, ఎస్ఎల్‌బీసీ, సీతారామ ప్రాజెక్టులతో సమాన ప్రాధాన్యం ఇస్తామని వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో పాలమూరు--రంగారెడ్డి పనులు 90 శాతం పూర్తయ్యాయనడం అసత్యమని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. భూసేకరణ లేకుండానే టెండర్లు పిలిచారని విమర్శించారు.
మంగళవారం సచివాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. పాలమూరుకు కేసీఆర్ హయాంలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతామని చెప్పారు. జూరాల ప్రాజెక్టులో పూడిక తొలగించి నిల్వ సామర్థ్యం పెంచుతున్నట్లు తెలిపారు. జూరాల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని వివరించారు.
వర్షాకాలానికి ముందే చెరువుల్లో పూడికతీత పనులు చేపడతామని స్పష్టం చేశారు.



పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపారు. 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. 1226 గ్రామాలకు తాగునీరు అందిస్తామని తెలిపారు. 15 రోజుల్లో మరోసారి ప్రగతి సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. ఆయా ప్రాజెక్టుల పురోగతిపై సమగ్ర నివేదికలు ఇవ్వాలని అధికారులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

# కార్మికులపై వివక్షత తగ్గదా..

**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** సంస్థ అభివృద్ధి కోసం ప్రతినిత్యం పాటుపడే కార్మికులపై, యాజమాన్యాలకు అనాదిగా ఉన్న వివక్షత తగ్గదా..? అంటే ప్రస్తుతం కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చూస్తుంటే నిజమే అనిపిస్తుంది. సింగరేణిలోని ఆర్కే -7 గనిలో విధులు నిర్వర్తిస్తున్న కార్మికుడికి సంస్థ కేటాయించిన క్వార్టర్లో దర్వాజాలు, తలుపులు చెదలు పట్టి ఊడిపోయాయి. ఎంతోకాలంగా తను ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారం కోసం యాజమాన్యానికి గత సంవత్సరం జనవరిలో దరఖాస్తు పెట్టుకున్నాడు. సదరు కార్మికుడు ఎన్నిసార్లు వెళ్లి అడిగిన కాంట్రాక్ట్ సమయం పూర్తయిందని, కొత్త కాంట్రాక్ట్ రాగానే పంపిస్తామని కాలయాపన చేస్తూ కార్మికుడితో పాటు వారి కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఒకే కుటుంబం.. ఒకే గమ్యం.. ఒకే లక్ష్యం. కార్మికులందరినీ,



అధికారులను ఒకే కుటుంబంగా భావించి సింగరేణిని అభివృద్ధి పథంలో నడిపించాలనే స్ఫూర్తితో ఈ నినాదాన్ని వాడుతుంటారు. ఒకవేళ అధికారులకు ఇలాంటి పరిస్థితి ఏర్పడితే కాలయాపన చేస్తారా అనే ప్రశ్న కార్మికులలో ఉత్పన్నం అవుతుంది. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి కార్మికులకు కేటాయించిన క్వార్టర్లలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని కార్మికులు కోరుతున్నారు.

# రవీంద్ర భారతిలో ప్రతిభా పురస్కారాలు అందజేత

## పురస్కారం అందుకున్న బాసని అన్విత

**శాయంపేట, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఐ ఫౌం డేషన్ ప్రతిభ పురస్కారాలను రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల మండల టాపర్ బాసని అన్వితను రవీంద్ర భారతిలో ఘనంగా మెమొరండం,జ్ఞాపక,శాలువా తో






సత్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశా లల ప్రోత్సాహం కోసం హైద రాబాదులోని రవీంద్ర భారతి లో ప్రతిభా పురస్కారాలు అందజేసే కార్యక్రమం ఘనం గా జరిగింది పది పరీక్షల్లో అత్యుత్తమ ప్రథమ స్థానం కనబరిచిన విద్యార్థులకు ఈ వేదికగా సత్కారం జరిపారు. తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యా ర్థులకు సన్మా నించడం గర్వకారణమని తెలిపారు. చాలా దగ్గర ఎమ్మెల్సీ కోదం డరాం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు సహజ తత్వం ఉంటుందని, పిల్లలు సమాజంలో సర్దుకుపోయే, సొంతంగా చదువుకునే స్వభావం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు శ్యామ ల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రొఫె సర్ కోదండరామ్, గిన్నిస్ బుక్ అవార్డు శాంతికృష్ణ, ఐ ఫౌండేషన్ అధ్యక్షులు రవీం దర్, సామల వేణు, గంప వెంకటేశ్వర్లు, ప్రభాకర్, అమర్ నాథ్, డాక్టర్ గోపాలకృష్ణ మరియు సేవా సమితి , తెలంగాణ విటల్, 33 జిల్లాల ప్రధానోపాధ్యా యులు ఉపా ధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురబి

## వడ్లు తరుగు తీయరాదు కలెక్టర్ మిల్లర్లకు ఆదేశాలు

**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా లో మంగళవారం నాడు అమడబాకుల రాయన్ పేటలో రైస్ మిల్లులను తనిఖీ చేశారు వడ్లను తరుగు పేరుతో తూకం తక్కువ చేయడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మిల్లర్స్ యాజమానులను ఆదేశించారు. సన్న రకం వడ్ల లావు రకం వడ్లు రైస్ మిల్లర్లు దింపుకోవాలని ఆదేశించారు. వడ్లు లో రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించాదాని ఆదేశించారు జిల్లా లో



మిల్లర్లు వడ్లు అన్‌లోడింగ్ చేసి, లారీలను త్వరగా ఖాళీ చేయాలని కోరారు ట్రక్ షీట్లను వెంటనే వాట్సాప్ ద్వారా పీ పీ సీ ఇన్‌చార్జ్‌లకు పంపించాలని మిల్లర్లను ఆదేశించారు. దీంతో ట్యాబ్ ఎంట్రీలు త్వరగా పూర్తై రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరగా జమ అవుతాయని అన్నారు రైతుల వడ్లు తరలింపు విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ అన్నారు కలెక్టర్ డి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్ రెవెన్యూ అధికారులు ఉన్నారు

# టీజీ పాలిసెట్--2026 కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల

## విద్యార్థులు సర్టిఫికెట్లతో సిద్ధంగా ఉండాలి-ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి



**పరకాల, నేటిధాత్రి:** టీజీ పాలిసెట్--2026 ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలలో ప్రవేశాల కోసం నిర్వహించే కౌన్సిలింగ్ షెడ్యూల్‌ను సాంకేతిక విద్యాశాఖ కమిషనర్,కన్వీనర్ విడుదల చేసిన నేపథ్యంలో విద్యార్థులు,తల్లిదండ్రులు తేదీలను గమనించి అవసరమైన అన్ని సర్టిఫికెట్లతో సిద్ధంగా ఉండాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పరకాల ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి సూచించారు. మొదటి విడత కౌన్సిలింగ్ ప్రక్రియలో భాగంగా జూన్ 27,2026 నుండి జూన్ 31,2026 వరకు ఆన్‌లైన్ ద్వారా ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, బేసిక్ సమాచారం నమోదు,సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం స్లాట్ బుకింగ్ నిర్వహించబడుతుందని తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ జూన్ 29,2026 నుండి జూలై 1,2026 వరకు జరుగుతుందని పేర్కొన్నారు. వెరిఫికేషన్ అనంతరం జూలై 3, 2026 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. అలాగే తుది విడత ఫైనల్ ఫేజ్ కౌన్సిలింగ్ ప్రక్రియ జూలై 15,2026 నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. విద్యార్థులు ఆలస్యం చేయకుండా ముందుగానే స్లాట్ బుక్ చేసుకోవడం ద్వారా వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునేందుకు ఎక్కువ సమయం లభిస్తుందని సూచించారు. ఈ సంవత్సరం నుండి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పరకాలను టీజీ పాలిసెట్ కౌన్సిలింగ్ హెల్ప్‌లైన్ సెంటర్‌గా ప్రభుత్వం గుర్తించిందని ప్రిన్సిపాల్ తెలిపారు. పరకాల పరిసర ప్రాంతాల విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని తమ సర్టిఫికెట్ వెరిఫికేషన్,కౌన్సిలింగ్ ప్రక్రియను సులభంగా పూర్తి చేసుకోవాలని కోరారు. ఇందుకోసం విద్యార్థులు ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకొని ప్రభుత్వ పాలిటెక్నిక్ పరకాల హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ పరకాలలో ప్రస్తుతం డిప్లమా ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్,డిప్లమా ఇన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం నుండి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్(ఈఈఈ),బిగ్ డేటా అండ్ క్లౌడ్ కంప్యూటింగ్ వంటి నూతన కోర్సులు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వ పాలిటెక్నిక్ పరకాల వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందాలని ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి కోరారు.

# పరకాల క్రీడాకారులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేసిన కల్వకుంట్ల కవిత



**పరకాల, నేటిధాత్రి:** తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)చీఫ్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో పరకాల పట్టణ అంబేద్కర్ సెంటర్ రాజీపేటకు చెందిన యువతకు క్రికెట్ కిట్లు,టీఆర్ఎస్ ముద్రించిన టీషర్ట్‌లను పంపిణీ చేశారు. బొచ్చు రాజు స్వేరో ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కవిత మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి పరకాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచుతాయని,చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.

# సెన్సస్ విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయుల పై మానసిక ఒత్తిడి తగ్గించాలి

## తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్.... జూన్ 9 వరకు చాలినంత సమయం ఉన్నా - అధికారులకు ఎందుకు ఈ తొందరపాటు..... భగ్గుమంటున్న మండుటెండలు... ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఉపాధ్యాయులకు సూచన.....

**కేసముద్రం, నేటిధాత్రి:** సెన్సెస్ విధుల్లో పాల్గొంటున్న ఉపాధ్యాయులు, సిబ్బందిపై పై అధికారులు ప్రారంభ దశ నుంచే అనవసర ఒత్తిడి తీసుకురావడం సమంజసం కాదని, వెంటనే అధికారులు ఈ పద్ధతిని మార్చుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ( టి పి టి ఎఫ్ ) కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోగల కేసముద్రం



స్టేషన్ లో అధికారుల తొందరపాటుతనానికి, సిబ్బంది పై పెంచుతున్న అనవసర ఒత్తిడికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిపిటిఫ్ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులతో ఇంటింటి గణన ప్రక్రియలో మొదటి మూడు రోజులు గూగుల్ మ్యాప్ ఆధారంగా హద్దులను గుర్తించడం, పరిధులను అర్థం చేసుకోవడం, ప్రాంతాలను సరిపోల్చుకోవడంలోనే ఎక్కువ సమయం వెచ్చించాల్సి వచ్చిందని గ్రామీణ ప్రాంతాల్లో స్పష్టమైన మ్యాపింగ్ లేకపోవడం వల్ల సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అదేవిధంగా ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం, సమాచారం అందించే వ్యక్తులు చాలాసార్లు అందుబాటులో లేకపోవడం వల్ల గణన ప్రక్రియ ఆలస్యమవుతోందని, ఒకే ఇంటికి పలుమార్లు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన వివరించారు. ఇక ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉండటంతో ఉదయం 10 గంటలు దాటితే బయట తిరగలేని పరిస్థితి నెలకొందని, మండుతున్న ఎండల్లో సిబ్బంది ఇంటింటికి తిరిగి విధులు నిర్వహించడం కష్టసాధ్యంగా మారిందని అన్నారు. అయినప్పటికీ సెన్సెస్ సిబ్బంది తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తున్నారని, ఈ కష్టాలను అర్థం చేసుకోలేని అధికారులు ఇలాంటి పరిస్థితుల్లో ప్రతిరోజూ "సంఖ్య పెంచాలి", "త్వరగా పూర్తి చేయాలి", "టార్గెట్ చేరాలి" అంటూ పదేపదే ఒత్తిడి తీసుకురావడం వారి తొందరపాటుకు నిదర్శనమని ఆయన విమర్శించారు. ఇలా ఒత్తిడి చేయడం సెన్సెస్ సిబ్బందిలో మానసిక ఆందోళన కలిగిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గణన పూర్తి చేయాల్సిన సమయం జూన్ 9 అని ప్రభుత్వమే నిర్ణయించిందని, అంటే ఇంకా సుమారు 20 రోజుల సమయం ఉందని ఆయన గుర్తు చేశారు. సునాయాసంగా, సమగ్రంగా గణన పూర్తి చేసే అవకాశాలు మెండుగా ఉన్నప్పటికీ, ప్రారంభ దశ నుంచే అధికారుల తొందరపాటు ఎందుకో అర్థం కావడం లేదని ఆయన విమర్శించారు. సెన్సెస్ వంటి అత్యంత కీలకమైన ప్రక్రియలో వేగం కంటే ఖచ్చితత్వం ముఖ్యమని అధికారులు గుర్తించాలని, ఒత్తిడి ద్వారా కాదు, సహకారం మరియు అవగాహన ద్వారా మాత్రమే సమగ్ర గణన సాధ్యమవుతుందని ఆయన వివరించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని సిబ్బందిపై అనవసర ఒత్తిడిని తగ్గించి, వారికి అవసరమైన సహకారం అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. భగ్గుమంటున్న మండుటెండలను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల శాఖ ఉపాధ్యక్షులుకొమ్ము రాజేందర్, ఉపాధ్యాయులు సురేష్, జ్యోతి శ్రీ,రేవతి, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై అక్రమణలకు చెక్ .. మున్సిపల్ అధికారులతో కలిసి ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్.

## ట్రాఫిక్ ఎస్సై అంజిరెడ్డి

**కోదాడ, నేటిధాత్రి:** ఆపరేషన్ రోప్ లో భాగంగా మంగళవారం కోదాడ పట్టణంలో మున్సిపల్ సిబ్బంది, ట్రాఫిక్ ఎస్సై అంజిరెడ్డి ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా రోడ్డు అక్రమణలను తొలగించడం జరిగింది. ట్రాఫిక్ జామ్ లను తగ్గించడం వాహనాల రాకపోకలకు ఆటంకాలు లేకుండా ఫుట్ పాత్ లపై ఉన్న తోపుడుబండ్లను



తొలగించి రెడ్ కలర్ మార్జిన్ రెడ్లైన్ గీతను ఏర్పాటు చేశారు. రూల్స్ అతిక్రమించి ఈ గీతను దాటిన వారికి చట్టరీత్యా చర్యలు తప్పవు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఇంటి బయటనిర్లక్ష్యం చేస్తే ముప్పే..

## దొంగతనాలు, చైన్‌స్నాచింగ్‌లపై వరంగల్ పోలీసుల హెచ్చరిక...

## వేసవిలో ఖాళీ ఇళ్లపై నేరగాళ్ల కన్ను....అప్రమత్తంగా ఉండాలి....వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచనలు




**నర్సంపేట,నేటిధాత్రి:** వేసవి సెలవుల సమయంలో ప్రజలు ఇళ్లు ఖాళీ చేసి బయటకు వెళ్లే సందర్భాలు ఎక్కువగా ఉండటంతో దొంగతనాలు, చైన్‌స్నాచింగ్‌లు, వాహన చోరీలు పెరిగే అవకాశముందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ హెచ్చరించారు. "ఇంటి బయట నిర్లిస్తున్నారా? జర భద్రం" పేరుతో ప్రజలకు పలు భద్రతా సూచనలు జారీ చేశారు. ఇంటి తలుపులు, కిటికీలు, గేట్లకు తప్పనిసరిగా తాళాలు వేయాలని, ద్విచక్ర వాహనాలను సురక్షిత ప్రదేశాల్లో పార్క్ చేసి లాక్ చేయాలని సూచించారు. బంగారు ఆభరణాలు ధరించి బయట తిరగవద్దని, విలువైన నగదు, వస్తువులను ఇంట్లో నిర్లక్ష్యంగా ఉంచొద్దని తెలిపారు. రాత్రివేళ అపరిచితులకు ఆశ్రయం ఇవ్వకూడదని, మహిళలు, వృద్ధులు ఒంటరిగా బయట నిర్లించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం, తగినంత లైటింగ్ కల్పించడం మంచిదని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పొరుగువారితో సమన్వయం చేసుకుని రాత్రి వేళల్లో పరస్పరం నిఘా ఉంచుకోవాలని చెప్పారు. సోషల్ మీడియాలో కుటుంబ సభ్యులు ఇంట్లో లేరనే సమాచారాన్ని పోస్టు చేయవద్దని హెచ్చరించారు. ఉదయం సమయంలో ఇంటి ముందు ఊడ్చుకుంటున్న మహిళలు లేదా వాకింగ్‌కు వెళ్లే మహిళల మెడల్లోని బంగారు గొలుసులను మోటార్‌సైకిళ్లపై వచ్చే దుండగులు లాక్కెళుతున్న ఘటనలు జరుగుతున్నాయని, ఈ విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచించారు. దొంగతనం జరిగిన వెంటనే ఆధారాలను చెడగొట్టకుండా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా వాట్సాప్ నంబర్ 8712685257 ద్వారా పోలీసులను సంప్రదించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు.

**తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలి....** వేసవి కాలంలో వివిధ ప్రాంతాలకు తీర్థయాత్రలకు,విహార యాత్రలకు వెళ్ళే ప్రజలు మీ ఇండ్ల చుట్టుపక్కల వారితో పాటు పోలీసులకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని నర్సంపేట టౌన్ సీఐ శ్రీనివాస్ తెలిపారు.



# ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి.



## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భుక్య సమ్మయ్య, కోరబోయిన కుమారస్వామి

**నర్సంపేట, నేటిధాత్రి:** ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది, ముందుగా సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, భుక్య సమ్మయ్య, కోరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కులవ్యవస్థను నిరసించిన సుందరయ్య అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడని కొనియాడారు. సహచరులు పుచ్చలపల్లి సుందరయ్యను "కామ్రేడ్ పి.ఎస్." అని పిలిచే వారని అన్నారు. సుందరయ్య మార్క్సిస్ట్ పార్టీ నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. సుందరయ్య భార్య కూడా సీపీఐ-ఎంలోని ముఖ్య నాయకురాలు. తెలంగాణ ప్రజల పోరాటం - దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు గొప్ప కమ్యూనిస్టు నాయకుడు అన్నారు. పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్లి ఆదర్శ కమ్యూనిస్ట్ పార్టీ నేతగా మన్ననలు పొందాడు. నిజాం పాలన కాలంలో సాగిన తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం ఒక ముఖ్యమైన ఘట్టం. ఆ పోరాటానికి నాయకత్వం వహించిన వాళ్లు లో ముఖ్యులు సుందరయ్య. ఆ పోరాటం చివరి దశలో 1948 నుండి 1952 వరకు సుందరయ్య అజ్ఞాతంలో గడిపాడు. భూస్వామి విధానాలకు వ్యతిరేకంగా జాగిరిదారులకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన కమ్యూనిస్టు ఉద్యమ నేత అని అన్నారు. ఆ పోరాటంలో 10 లక్షల ఎకరాలు పేదలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు. పేదల ఆకలి తీర్చేందుకు అంబలి కేంద్రాలను ఏర్పాటు చేశారని అన్నారు. పేదల నిత్యవసర అవసరాలు తీర్చేందుకు పట్టణం నుండి తన సైకిల్ పై నిత్యవసర వస్తువులు తెచ్చి గ్రామంలో పేదలకు పంపిణీ చేసేవారు అన్నారు. పేదల కోసం ఆసుపత్రి ఏర్పాటు చేశారని, యువకుల కోసం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారన్నారు. 1930 లోనే సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి కుల వివక్షత వ్యతిరేకంగా పోరాడారన్నారు, ప్రజల భాగస్వామ్యంతో బందరు కాల్వ పూడిక తీసి రైతులకు మేలు చేశారన్నారు. ఆనాడే కూలి సంఘం,కర్షక సంఘం, కార్మిక సంఘాలను స్థాపించారని గుర్తు చేశారు. చివరి శ్వాస వరకు అను నిత్యం పేదప్రజల కోసం పోరాడిన సుందరయ్య పోరాట స్ఫూర్తిని పునికిపుచ్చుకొని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లాకమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, పట్టణ కమిటీ సభ్యులు గద్దమీది బాలకృష్ణ, ఎండీ ఫరీదా, వజ్జంతి విజయ, బుర్రీ ఆంజనేయులు, లక్క రాజు, రుద్రారపు లక్ష్మి, ఉదయగిరి సరిత, గణిపాక విలియం కేరి , మోగులోజు శారదా, దాసరి నరేష్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ పార్టీలోకి మోహిత్, చందు

## కవిత సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్న నర్సంపేట నేతలు

**నర్సంపేట, నేటిధాత్రి:** తెలంగాణ రక్షణ సేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, పంజాల శ్రీరామ్ సమక్షంలో నర్సంపేట నియోజకవర్గానికి చెందిన ఎండి మోహిత్, శనిగరపు రాజు, హన్మకొండ చందు ఆ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో కవిత పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. భవిష్యత్తులో పార్టీ నిబంధనలకు లోబడి పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని కొత్తగా చేరిన నేతలు తెలిపారు. ఈ చేరికకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి నవీన చారి, తడిగొప్పుల మల్లేశంలతో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందజేసిన వరికెల

**నడికూడ,నేటిధాత్రి:** తెలంగాణ రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు రైతులకు కల్తీ విత్తనాల మోసం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు విత్తనాల కొనుగోలుకు సిద్ధమవుతున్నారని, ఈ సమయంలో కొందరు దళారులు,అక్రమ వ్యాపారులు కల్తీ విత్తనాలను విక్రయించి రైతులను మోసం చేసే ప్రమాదం ఉందని తెలిపారు. అలాంటి వారిపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, నాణ్యమైన విత్తనాలు మాత్రమే



రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలోని అన్ని విత్తన దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి,లైసెన్స్ లేని దుకాణాలపై చర్యలు తీసుకోవాలని,కల్తీ విత్తనాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని, రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ పాల్గొన్నారు.

# జగన్ హయాంలోనే దళితులపై విపరీతమైన దాడులు, దౌర్జన్యాలు...



**వైకాపా పాలనలో హతమైన దళితులను స్మరించుకున్న టీడీపీ నేతలు..దళితుల ఓట్లతో గద్దెనెక్కి వారినే బలిగొన్న ప్రభుత్వం వైకాపా అని విమర్శలు...పెట్రోల్, డీజిల్ ధరలపై వైకాపా వైఖరిపై వ్యంగ్యాస్త్రాలు..**

**పలమనేరు, నేటిధాత్రి:** జగన్ పాలనలో దళితులపై దాడులు దౌర్జన్యాలు విపరీతంగా జరిగాయని ఇందుకు స్వయంగా రాజ్యసభలో కేంద్రం లెక్కలతో సహా వివరించిందని పలమనేరు తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో వైకాపా పాలనలో దారుణంగా హతమైన దళితుల సంస్మరణ పేరిట మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, పట్టణ నాయకులు గిరిబాబు, గంగవరం మండల ఎస్సీ సెల్ నాయకులు రవి తదితరులు మాట్లాడారు. వైకాపా పాలనలో దళితులను ఎంతగా ఊచ కోత కోశారో దళిత డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ అచ్చన్న ఘటనలే నిదర్శనమని పేర్కొన్నారు. జగన్ రెడ్డి హయాంలో దళితులపై దాడులు, హత్యలు పెరిగాయని ఆరోపించారు. గత ఐదు సంవత్సరాలలో 200 మందికి పైగా దళితులు హత్యకు గురయ్యారని పేర్కొన్నారు. దళితులపై నమోదైన కేసులు, దాడులు టీడీపీ పాలనతో పోలిస్తే వైసీపీ పాలనలో ఎక్కువయ్యాయని వివరించారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఇతర అవసరాలకు మళ్లించారని విమర్శించారు. దళితులకు రావాల్సిన సంక్షేమ పథకాలలో కోతలు పెట్టారని, కొన్ని ప్రాంతాల్లో దళిత అధికారులను అవమానించడం, వేధించడం జరిగిందని ఆరోపించారు. ఇక అప్పటి ప్రభుత్వంలో దళిత మహిళలపై అత్యాచారాలు, హత్యలు పెరిగాయన్నారు.. అనేక జిల్లాల్లో జరిగిన ఘటనలను ఉదాహరణలుగా చేర్చారు. ఎన్నికల సమయంలో మాత్రమే దళితులపై ప్రేమ చూపించి, తరువాత నిర్లక్ష్యం చేస్తున్నారని వారు విమర్శించారు. ఏదేమైనా దళితుల ఓట్లతో గద్దెనెక్కి వారినే బలుగొన్న ఏకైక ప్రభుత్వం వైకాపా అన్నారు. అదేవిధంగా పెట్రోల్, డిజిల్ ధరల పెంపుపై వైకాపా నేతలు చేసిన ధర్నాపై వారు వ్యంగ్యాస్త్రాలను సంధించారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సమస్యను రాష్ట్ర ప్రభుత్వానికి అంటగట్టి వైకాపా పబ్బం గడుపుకోవాలని చూడడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రజలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వద్దకెళ్లి ధర్నా చేయాలని ఎందుకు తాము ప్రతిపక్షం నడుస్తామంటూ వ్యంగంగా సమాధానమిచ్చారు. ఈ మీడియా సమావేశంలో కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడు, టీడీపి నాయకులు సుధాకర్, శ్రీనివాసులు,సుబ్బు , లోకేష్ ఆచారి, సురేంద్ర,చందు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి నువ్వు రైతువా నకిలీ రైతువా

**బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** హైదరాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పనిచేసిన రైతులు పండించిన ధాన్యం అమ్ముకోలేకపోవడంలో వైఫల్యానికి కారణం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేకపోవడమే దీనికి ప్రధానమైనటువంటి కారణం. ప్రతి విషయంలో ఈ ప్రభుత్వం వైఫల్యం చెందింది. రైతులకు ప్రధానంగా కావాల్సిన గన్ని బ్యాగ్స్ సప్లై చేయడంలో మొదలుకోని దానికి కావలసినటువంటివి ఏర్పాటు చేసుకోవడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. అసలు ప్రభుత్వానికి రైతులన్న, రైతు సమస్యలన్న ఆలోచన లేనటువంటి పరిస్థితి కనిపిస్తుంది. ముఖ్యమంత్రి కి తిరగడానికి సమయం ఉంది కానీ,రైతులు పండించిన పంట కొనుగోలు పై ఆలోచన చేయడానికి సమయం లేదా.. రేవంత్ రెడ్డి నువ్వు రైతు బిడ్డవి అని ఫోజులు కొడతావ్ కదా... అసలు నువ్వు రైతువా.. నకిలీ రైతువా...రైతులు మా తరుపున కొట్లాడాలి, మాకు న్యాయం చేకూరేలా కార్యాచరణ చేపట్టాలి అని మమ్మల్ని కోరుతున్నారు. మక్కలు పండించిన రైతుల బాధ వర్ణనాతీతం. నా నియోజకవర్గం భూపాలపల్లిలో రైతులే గన్ని బ్యాగులు తెచ్చుకోవాలి, రైతులే 51.5 కిలోలు కాంట వేయాలి, వాహనాల్లో లోడింగ్ చేసుకోవాలి, అన్లోడింగ్ చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. నేడు దళారీ వ్యవస్థ పై మళ్ళీ రైతన్న ఆధారపడే వ్యవస్థ మొదలయింది. ఒక్క భూపాలపల్లినే కాదు యావత్తు తెలంగాణ రాష్ట్రంలోని సెంటర్లన్ని కాంగ్రెస్ నాయకుల కనుసన్నల్లో, వారి డైరెక్షన్లో నడుస్తున్నాయి. కాబట్టి ఇప్పటికైన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు పంటలను ప్రభుత్వం కొన్నది అని పేపర్లలో పోజులు కొట్టడం కాదు, గాల్లో తిరుగుతూ చేతులు దులుపుకోవడం కాదు, ప్రభుత్వం మీ చేతుల్లో ఉంది ఇప్పటివరకు కనీసం రాష్ట్రంలో రైతులు ధాన్యం ఎన్ని ఎకరాలలో వేశారు, ఎంత దిగుబడి వచ్చింది, దానికి కావాల్సిన కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, గోదాంల ఏర్పాటు వంటి వాటిపై ఒక్కసారి అయిన సమీక్షా చేశారా...?మేము వస్తే రైతురాజ్యం వస్తది అని ప్రజలను నమ్మించి మోసం చేసినవ్. ప్రజలు నేడు చెప్తున్నారు ఈ రాష్ట్రంలో రైతులను మోసం చేసిన వ్యక్తి ఎవరూ అంటే రేవంత్ రెడ్డి... రైతు బాంధవుడు, రైతు రాజ్య స్థాపకుడు ఎవరూ అంటే అది కేసిఆర్ అని. అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని అన్నట్లు ఈ రోజు మీకు అధికారం ఇచ్చిన పాపానికి రైతులు ఇబ్బంది పడుతున్నారు. కేసీఆర్ చోరువతో రైతులు రెండు నుండి మూడు లక్షల ఎకరాలలో ఫామాయిల్ పంట వేయడం జరిగింది. యూరియా యాప్ పెట్టిర్రు, ఆ యాప్ పనిచేయడం లేదు కాబట్టి వెంటనే యూరియా యాప్ ఓపెన్ చేసి ఆయిల్ఫామ్ పంట రైతులకు యూరియా పంపిణీ చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాం. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర పెంచినట్టు ప్రకటించి ఒకపక్క డిజిల్ ధరలు మరొక పక్క రైతుల ఉపయోగించే కాంప్లెక్స్ ఎరువుల ధరలు కూడా పెంచడం జరిగింది. ఇప్పటికైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై అదనపు భారం పడకుండా, రైతులు ఇబ్బందులు పడకుండా రైతుల విషయంలో ఆలోచన చేయమని భారత రాష్ట్ర సమితి పార్టీ రైతుల తరుపున ప్రభుత్వాన్ని కోరారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్‌దీపక్**



**మంచిర్యాల, నేటిధాత్రి:** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండలం సబ్బపల్లి లోని గోదాము,నస్పూర్ మండల కేంద్రంలోని గోదాము,లక్షెట్టి పేట మండలం గుల్లకోట లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, వెంకట్రావు పేట లోని గోదాము,లక్ష్మీపూర్ లలో గల రైస్ మిల్లులను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్,దండేపల్లి మండలం కన్నెపల్లిలో గల రైస్ మిల్లును మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే,మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు,నిల్వ,తరలింపు ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు,నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు,టార్పాలిన్ కవర్లు,తేమ యంత్రాలు,ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు,గోదాములకు తరలించాలని తెలిపారు. రైస్ మిల్లుల నిర్వాహకులు కొనుగోలు కేంద్రాలనుండి వచ్చిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని, ఇందుకు అవసరమైన హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో త్వరగా సాధించే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. లారీల యజమానులు ధాన్యం తరలింపులో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని,తదుపరి ఆదేశాల ప్రకారం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారుల పక్కనే చెత్త కుప్పలు

**ప్లాస్టిక్ వ్యర్థాలతో వాహనదారులకు ఇబ్బందులు...అవగాహనతో పాటు చెత్త బుట్టలు ఏర్పాటు చేయాలని ప్రజల విజ్ఞప్తి...**



**పరకాల,నేటిధాత్రి:** పరకాల పట్టణంలో ప్రధాన రహదారుల పక్కన,పట్టణంలోని పలు కాలనీలలో ఎక్కడ చూసినా చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా పరకాల,భూపాలపల్లి ప్రధాన రహదారి ఇరువైపులా పెద్దఎత్తున చెత్త వేయడం వల్ల వాహనదారులు,స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్లాస్టిక్ కవర్లు,గుడ్డలు,గృహ వ్యర్థాలు,ఇతర చెత్త రోడ్ల పక్కన పేరుకుపోవడంతో పరిసరాలు అస్వచ్ఛంగా మారుతున్నాయి. గాలులు వీచిన సమయంలో ప్లాస్టిక్ కవర్లు,తేలికపాటి వ్యర్థాలు రోడ్డుపైకి ఎగిరిపడి వాహనాల ముందు రావడంతో ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. వేగంగా వెళ్తున్న సమయంలో ప్లాస్టిక్ కవర్లు ముఖానికి లేదా వాహనాల చక్రాలకు అంటుకోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారులు పేర్కొంటున్నారు. కాలనీలలో రోడ్ల పక్కన చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వ్యాపించడమే కాకుండా దోమలు,ఈగలు పెరిగే పరిస్థితి నెలకొంటోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశముందని పేర్కొంటున్నారు. పట్టణ పరిశుభ్రతను కాపాడాలంటే ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,ప్రధాన రహదారులు,కాలనీలు,ఖాళీ ప్రదేశాల్లో చెత్త బుట్టలు ఏర్పాటు చేసి క్రమం తప్పకుండా చెత్త తొలగించే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. పరిశుభ్రమైన పట్టణ నిర్మాణానికి ప్రజలు, అధికారులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని స్థానికులు సూచిస్తున్నారు.

**కాలనీలలో చెత్త బుట్టలు ఏర్పాటు చేయాలి...బొచ్చు రాజు పరకాల పట్టణ వాసి**



పరకాల పట్టణంలోని కాలనీలు,ప్రధాన రహదారుల పక్కన పెరుగుతున్న చెత్త సమస్యపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలి పట్టణంలోని పలు ప్రాంతాల్లో చెత్త కుప్పలు పేరుకుపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి కాలనీలో తగిన సంఖ్యలో చెత్త బుట్టలు ఏర్పాటు చేసి, చెత్త కుప్పలు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు తొలగించే చర్యలు చేపట్టాలి. పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి అధికారులు సమర్థవంతమైన చర్యలుతీసుకోవాలని,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చెత్త నిర్వహణను కట్టుదిట్టంగా అమలు చేయాలి.

# ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఆధ్వర్యంలో దాన సంస్కారాలకు 20వేలు చాగర్తి లత కుటుంబసభ్యులకు అందజేత



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలంలోని బుద్ధారం గ్రామం బిసి కాలనీలో వడదెబ్బతో అంగన్వాడీ టీచర్ చాగర్తి లత మృతి చెందగా ధాన సంస్కరాలకు హైదరాబాదు నుండి భూపాలపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ మల్లేశ్వరి ఆధ్వర్యంలో గణపురం సూపర్వైజర్ అప్సర సుల్తాన్ బేగం చేతుల మీదుగా మృతి చెందినఅంగన్వాడి టీచర్ కుటుంబ సభ్యులకు 20000 రూపాయలు అందజేశారు. మృతురాలి ఆత్మశాంతి కోసం కుటుంబ సభ్యులతో కలిసి రెండు నిమిషాల పాటు మౌనం పాటిస్తూ నీవాళ్లు అర్పించారు. శ్రీ ఈ కార్యక్రమంలో బుద్ధారం సర్పంచ్ విడిదినేని శ్రీలత అశోక్, మాజీ ఎంపీవిపి విడిదినేని అశోక్ అంగన్వాడి టీచర్లుపద్మ, సుజాత,కోమల ఆయా విజయ తదితరులు పాల్గొన్నారు.

# లీడ్ బ్యాంకు అధికారులతో సమావేశం



**జిల్లాలో 2026-27 ఆర్థిక వార్షిక క్రెడిట్ ప్రణాళిక... 3210.51 కోట్లుగా నిర్దేశించినట్లు అధికారులు తెలిపారు....జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ....**

**భూపాలపల్లి, నేటిధాత్రి:** మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో డిసిసి, డీఎల్ఆర్సీ 2026-27వార్షిక రుణ ప్రణాళిక కార్యక్రమాలపై బ్యాంక్ కంట్రోలర్లు, డిఆర్డీఓ, ఎస్సి, ఎస్టీ, బిసి, మెప్మా తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం అనుబంధ రంగాల అభివృద్ధికి బ్యాంకుల ద్వారా విస్తృత స్థాయిలో రుణాలు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ఫార్మ్ క్రెడిట్ కింద పంట ఉత్పత్తి, నిర్వహణ, మార్కెటింగ్ కోసం రూ. 1273.51 కోట్లు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు టర్మ్ లోన్ల రూపంలో రూ. 762.61 కోట్లు కేటాయించగా, మొత్తం వ్యవసాయ రుణ సామర్థ్యం రూ. 2341.31 కోట్లుగా నిర్ణయించబడినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు రూ. 112.89 కోట్లు, విద్యకు రూ. 19.77 కోట్లు, గృహ నిర్మాణానికి రూ. 82.00 కోట్లు, పునరుత్పాదక శక్తి రంగానికి రూ. 1.44 కోట్లు, ఇతర రంగాలకు రూ. 19.80 కోట్లు, సామాజిక మౌలిక వసతులకు రూ. 22.28 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. మొత్తం ప్రాధాన్య రంగాలకు రూ. 2599.49 కోట్లు, ప్రాధాన్యేతర రంగాలకు రూ. 611.02 కోట్లు కేటాయించబడగా, మొత్తం వార్షిక క్రెడిట్ ప్రణాళిక పరిమాణం రూ. 3210.51 కోట్లుగా నిర్ణయించబడినట్లు కలెక్టర్ వివరించారు. జిల్లా అభివృద్ధికి బ్యాంకులు, అధికారులు సమన్వయంతో పని చేసి ఈ లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా, రైతు భీమా, ఉపాధి హామీ పథకం తదితర నిధులు నిలుపుదల చేస్తున్నారని ప్రభుత్వం ఇచ్చే చేయొద్దని సూచించారు. స్వయం ఉపాధికి అందించే యూనిట్లులో పాడి పరిశ్రమకు సంబంధించి స్థానికంగా కినుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర ప్రాంతాల నుండి తీస్తున్న యూనిట్లు ఇక్కడి వాతావరణాన్ని తట్టుకోలేక తక్కువ పాలు ఇస్తున్నాయని, కొన్ని చనిపోతున్నాయని మార్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పంట రుణాలు బాకి ఉన్న రైతుల జాబితా ఇస్తే అవగహన కల్పించి రికవరీ అయ్యేలా చర్యలు తీసుకుంటామని సూచించారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని బ్యాంకర్లు, విద్యా, వైద్య రంగాలకు సహకరించాలని తెలిపారు. అజాం నగర్, చల్లగరిగే, కొడవటంచ, గన్ పూర్ లలో బ్యాంక్ బ్రాంచ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం 2026-27 వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, ఆర్బిఐ ఎల్డిఓ యశ్వంత్ సాయి, నాబార్డ్ డీడీఎం టిసి రవి మున్సిపల్ చైర్ పర్సన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, డిఆర్డిఓ బాల కృష్ణ, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, డి టి డబ్ల్యు ఓ నాగ సాగర్, మెప్మా పిడి రాజేశ్వరి, అన్ని బ్యాంకుల కంట్రోలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి అధికారులను సస్పెండ్ చేయాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్ రామచందర్ మాదిగ**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** టేకుమట్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి బ్రిడ్జి క్రింద గతంలో కూలిపోయిన బ్రిడ్జి యొక్క సలాకను జెసిపి తో పగలగొట్టి తీస్తున్నారు అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతోంది తక్షణమే అధికారులను సస్పెండ్ చేయాలని రామ్ రామ్ చందర్ మాదిగ డిమాండ్ చేశారు మాట్లాడుతూ అధికార పార్టీ అండదండలతో రెండు జెసిబి లతో జెసిబి లతో కూలిన బ్రిడ్జి యొక్క ఇనుప రాడును తీస్తున్నారు తక్షణమే నిలిపివేయాలని వాళ్ల దగ్గర ఏమన్నా టెండర్ యొక్క ఆర్డర్ కాపీ ఉంటే ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ అభివృద్ధి కోసమా వ్యక్తుల కోసమా అనేది అధికారులు తెలియజేయడం లేదు మండలంలో విచ్చలవిడిగా అధొకర పార్టీ అండదండతో జరుగుతున్న పట్టించకపోవడం నిర్లక్ష్యం తప్ప మరొకటి కాదన్నారు తక్షణమే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్పందించాలని డిమాండ్ చేశారు

# ఘనంగా 'మత్స్యకార సేవ' కార్యక్రమం..



**వర్చువల్‌గా పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.....తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి హాజరైన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, కలెక్టర్ వెంకటేశ్వర్.....పాల్గొన్న తుడా చైర్మన్, ఎస్పీ,జేసీ, పలువురు శాసనసభ్యులు మరియు కార్పొరేషన్ చైర్మన్‌లు...**

**తిరుపతి, నేటిధాత్రి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన మత్స్యకార సేవవిడియో కాన్ఫరెన్స్ మీటింగ్‌లో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు తో కలిసి తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సందేశాన్ని, మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వారు ఈ సందర్భంగా లబ్ధిదారులకు వివరించారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో తిరుపతి జిల్లాకు చెందిన పలువురు శాసన సభ్యులు,ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మన్ లు,మరియు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తాతయ్య గుంట గంగమ్మ తల్లిని దర్శించుకున్న...



**మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..**

**తిరుపతి, నేటిధాత్రి:** తిరుపతి ప్రజల ఆరాధ్య దైవం, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సోదరి అయిన శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లిని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి అనగాని సత్యప్రసాద్, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిలకు గంగమ్మ దేవస్థానం ఛైర్మన్ మహేష్ యాదవ్ మరియు ఆలయ అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం మంత్రి అనగాని సత్యప్రసాద్, తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి కు దేవస్థానం ఛైర్మన్ మహేష్ యాదవ్ గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు అమ్మవారి మూలవిరాట్టును దర్శించుకుని, ప్రత్యేక పూజలు మరియు అర్చనలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్రం సస్యశ్యామలం కావాలని అమ్మవారిని ప్రార్థించారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు మంత్రికి,తుడా ఛైర్మన్‌కు వేద ఆశీర్వచనం పలికారు. ఛైర్మన్ మహేష్ యాదవ్ వారికి అమ్మవారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం మరియు అమ్మవారి పవిత్ర ప్రతిమను బహూకరించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో కూటమి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహ యాదవ్ తెదేపా తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మి, శ్రీధర్ వర్మ, పులిగోరు మురళి కృష్ణ,జిల్లా నాయకులు,దేవస్థానం బోర్డు సభ్యులు,ఆలయ అధికారులు, అర్చకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# నేటి సమ్మెను విజయవంతం చేయండి



**ముత్తారం, నేటిధాత్రి:** ప్రభుత్వ వైఖరికి నిరస నగా ఈనెల 20న నిర్వహించ తల పెట్టిన ఒక రోజు దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని కెమి స్ట్స్, అండ్ డ్రగ్గిస్ట్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ మండల అధ్యక్షుడు గడ్డం శ్రీధర్, ప్రధానకార్యదర్శి కాసు తిరుపతి పిలుపునిచ్చారు. బంద్ కు సంబంధించిన కరప త్రాన్ని మంగళ వారం ముత్తారం తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి ,ఎస్సై రవి కుమార్ కు అందజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సమర్పించిన వినతి పత్రంలో, ఫార్మసీ రంగాన్ని తీ వ్రంగా ప్రభావితం చేస్తున్న కీలక సమస్యలపై విజ్ఞప్తులు చేశామన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటి వరకు ఎటువంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని తెలిపారు. కార్పొరేట్ సంస్థలు ఇచ్చే భారీ డిస్కౌంట్లు మార్కెట్ సమతుల్యతను దెబ్బతీస్తున్నాయన్నారు. కొవిడ్ కాలంలో జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్ జీఎస్ఆర్ 220(ఈ)ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సహకరించాలని అధికారులను కోరారు .ఈ కార్యక్రమంలో కె.వి చారి, ముస్కే సదానందం, వేముల హుస్సేన్ ,నిమ్మతి రాజేందర్ ,సంపూర్ణ చారి, జంగా రవికుమార్ సభ్యులు పాల్గొన్నారు

# రైతు గాజుల వెంకటేశ్వర్లు కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి



**నెక్కొండ, నేటిధాత్రి:** నెక్కొండ మండలంలోని అలంకానిపేట గ్రామానికి చెందిన రైతు గాజుల వెంకటేశ్వర్లు ఐకేపీ కొనుగోలు కేంద్రంలో గుండెపోటుతో మృతి చెందిన ఘటన బాధాకరమని అఖిల భారత రైతు కూలీ సంఘం, తెలంగాణ రైతు సంఘం నాయకులు పేర్కొన్నారు. మృత రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.వెంకటేశ్వర్లు నాలుగు ఎకరాల్లో సాగు చేసి, వరి ధాన్యాన్ని ఐకేపీ కేంద్రానికి తరలించినప్పటికీ 15 రోజులుగా కొనుగోలు జరగక తీవ్ర మనోవేదనకు గురయ్యాడని కుటుంబ సభ్యులు తెలిపారు. అకాల వర్షాలకు ధాన్యం తడుస్తుందనే ఆందోళనతోనే ఆయన గుండెపోటుకు గురై మృతి చెందారని రైతు సంఘాల నాయకులు ఆరోపించారు.కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచుల కొరత, లారీల ఆలస్యం, కాంటాల్లో అవినీతి కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బీమా పథకానికి ఉన్న వయో పరిమితిని ఎత్తివేయాలని కూడా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు రాచర్ల బాలరాజు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, ఓదెల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ లో గంజాయి నివారణపై ప్రత్యేక తనిఖీలు




**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లో గంజాయి నివారణకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా,రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ సీఐ ఆకుల అశోక్ ఆధ్వర్యంలో నార్కొటిక్ డాగ్ సహాయంతో మంగళవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు శ్రీరాంపూర్ బస్ స్టాండ్ పరిసర ప్రాంతాల్లోని దుకాణాలు,పాన్ షాపులు,వైన్ షాపులు,ఖాళీ స్థలాలు,ప్లే గ్రౌండ్స్‌తో పాటు పట్టణంలోని పలు ప్రాంతాల్లో చేపట్టారు.గంజాయి అక్రమ రవాణా,వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు విస్తృతంగా తనిఖీలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని ఉపాధ్యాయుల కృషి



**నడికూడ, నేటిధాత్రి:** ఓ వైపు జనాభా గణన (సెన్సస్) విధులు మరో వైపు బడిబాట కార్యక్రమం ఇలా ద్వంద్వ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ ముస్త్యాలపల్లి ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలుస్తున్నారు. పనిచేసే దగ్గరికే పంతుళ్లు అన్నట్లు పిల్లల సంఖ్య పెంపు కోసం తల్లిదండ్రులు పనిచేసే ప్రదేశాలకే వెళ్లి ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరిస్తున్నారు.ఇంటింటికీ తిరుగుతూ,కూలి పనులు చేసే ప్రాంతాలు, వ్యవసాయ పొలాలు వంటి చోట్లకూ చేరుకుని తల్లిదండ్రులను కలుసుకుంటూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతున్నారు. నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సదుపాయాలపై అవగాహన కల్పిస్తున్నారు. సెన్సస్ విధుల్లో బిజీగా ఉన్నప్పటికీ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు చూపిస్తున్న అంకితభావం గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. ప్రతి చిన్నారికి విద్య అందించాలనే లక్ష్యంతో ముస్త్యాలపల్లి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు కందుకూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పావని,సత్యపాల్, పంచాయతీ కార్యదర్శి కరుణశ్రీ,కారోబర్ స్వామి తో పాటు అనేక మంది తల్లిదండ్రులు గ్రామస్థులు యువత పాల్గొన్నారు.

# 28 న వనపర్తి మాజీ ఎమ్మెల్యే దివంగత సురవరం ప్రతాప్ రెడ్డి జయంతి వేడుకలు

## మాజీమంత్రి నిరంజన్ రెడ్డి అధ్యరములో



**వనపర్తి నేటిధాత్రి:** వనపర్తి మొదటి ఎమ్మెల్యే దివంగత సురవరం.ప్రతాప్ రెడ్డి జయంతి ఉత్సవాల మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తామని జిల్లా బీ ఆర్ ఎస్ మీడియా సెల్ ఇంచార్జీ నంది మల్ల అశోక్ ఒక ప్రకటన లో తెలిపారు మొట్టమొదటి వనపర్తి శాసనసభ్యులు సురవరం.ప్రతాప్ రెడ్డి గారి 130వ జయంతి ఉత్సవాలు ఘనంగా, నిర్వహించాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో సమావేశం నిర్వహించామని నందిమల్ల అశోక్ తెలిపారు సురవరం.ప్రతాప్ రెడ్డి జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథి దులుగా కవులు సాహితీవేత్తలు సాగునీటిరంగ నిపుణులు వి.ప్రకాష్ శ్రీధర్ రావు దేశ్ పాండే ప్రముఖ సాహితీవేత్త గన్నమరాజు.గిరిజా మనోహర్ బాబు పాల్గొంటారని ఆయన తెలిపారుఈ సమావేశములో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు రిటైర్డు ఉపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్ సాహితీవేత్తలు వీరయ్య బలరామ్,నారాయణ రెడ్డి ,బైరోజు చంద్రశేఖర్ సీనియర్ జర్నలిస్టు మల్యాల బాలస్వామి సత్తార్ చంద్రశేఖర్,కిరణ్ జోహెబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారని అశోక్ తెలిపారు

# పుచ్చలపల్లి సుందరయ్యకు ఘనమైన నివాళి

## సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** సిపిఎం పార్టీ నిర్మత పుచ్చల పల్లి సుందరయ్య 41వ వర్ధంతి నీ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య కాలనీలో నిర్వహించారు . ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ , కార్మికులను ,పేదలను దోపిడీకి గురిచేస్తున్న పెట్టుబడి దారి వ్యవస్థను కూల్చీ సోషలిజం స్థాపించడమే సుందరయ్య కీ ఘనమైన నివాళి అని అన్నారు . భారత దేశంలో సంపద కొంతమంది దగ్గర పోగుబడుతున్నది 90శాతం మంది పేదలుగా నిరుపేదలుగా జీవనం కొనసాగిస్తున్నారు . నిరుద్యోగ సైన్యం పెంచి పోషించే వ్యవస్థ పెట్టుబడి దారి వ్యవస్థ అన్నారు . మహిళాలను ఆటబొమ్మలుగా చూయించేది ,అత్యాచారాలు జరగడం సహజమే అనే ధోరణి ఈ వ్యవస్థలో ఉన్నదన్నారు . కులం ,మతం పేరుతో సమాజాన్ని నిలువున చీల్చింది పెట్టుబడి దారి వ్యవస్థ అని మండి పడ్డారు . పెట్రోల్ ,డీజిల్ ,ఆదాచేయండి ,బంగారం కొనుగోలు చేయకండి అంటూ స్వయానా ప్రధాని ప్రచారం చేయడం వెనుక దాగివున్న ఉన్న అసలు రహస్యం సంక్షోభమే అన్నారు . పెట్టుబడి దారి వ్యవస్థ ఆర్థిక అసమానతలు ,సామజిక ,రాజకీయ అసమానతలు పెంచి పోషించే దుర్మార్గపు వ్యవస్థ అన్నారు . ఈ వ్యవస్థ మార్పుకోసం నేటి యువత ,కార్మిక వర్గం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలనీ ఆయన పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడప శేఖర్,, నాయకులు సిహెచ్ రవికుమార్, మేకల మహేందర్, మునుకుంట్ల రాజేందర్, జ్ఞానేశ్వరి, వసంత లక్ష్మి, గట్టు శంకర్, గడ్డం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు .

# సేవాలాల్ మహారాజ్ పండుగ ప్రారంభోత్సవం

## భక్తి శ్రద్ధలతో పాల్గొన్న టి సి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, సర్పంచ్



**నెక్కొండ, నేటిధాత్రి:** మండలంలోని ఉమ్మడి గొట్లకొండ గ్రామంలో సంత్ సేవాలాల్ మహారాజ్ పండుగ ప్రారంభోత్సవం, దేవాలయ ప్రారంభ కార్యక్రమం భక్తి భావంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు, గ్రామ సర్పంచ్ భుక్యా జనార్ధన్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ, " సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, గ్రామం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. గ్రామ ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో సేవాలాల్ మహారాజ్‌ను ప్రార్థించారు.

# రూ.149కే 225 ఛానళ్లు.. డిష్ టీవీ కొత్త ప్రాంతీయ ఆఫర్లు




**శేరిలింగంపల్లి,నేటిధాత్రి:** భారతదేశపు ప్రముఖ డిటిహెచ్ సేవల సంస్థ 'డిష్ టీవీ ఇండియా లిమిటెడ్' దక్షిణ భారత వినియోగదారుల కోసం సరికొత్త, ఆకర్షణీయమైన ప్రాంతీయ ఆఫర్లను ప్రకటించింది. మారుతున్న ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా, అత్యంత అందుబాటు ధరలో అంతరాయం లేని వినోదాన్ని అందించడమే లక్ష్యంగా ఈ ప్యాకేజీలను రూపొందించినట్లు సంస్థ పేర్కొంది.రూ.149లకే 225కు పైగా ఛానళ్లు:ఈ కొత్త ఆఫర్‌లో భాగంగా నెలకు కేవలం రూ.149 ప్రారంభ ధరతోనే వినోదం, సినిమాలు, వార్తలు మరియు క్రీడల సమాహారంగా బేస్ ప్యాక్‌ను అందిస్తున్నారు. ఇందులో మొత్తం 225కి పైగా ఛానళ్లు ఉంటాయి. ప్రాంతీయ భాషా ప్రేక్షకులకు పెద్దపీట వేస్తూ తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో ఒక్కో దానికి 30కి పైగా ఛానళ్లను, తమిళ ప్రేక్షకుల కోసం ప్రత్యేకంగా 36కి పైగా ఛానళ్లను ఈ ప్యాకేజీలలో చేర్చారు. వినియోగదారులు తమకు నచ్చిన విధంగా ఈ ప్యాక్‌లను మార్చుకునే (కస్టమైజ్) సౌకర్యాన్ని కూడా కల్పించారు.మొదటిసారిగా 'స్పోర్ట్స్ ఆల్వేస్-ఆన్' ఫీచర్:క్రీడాభిమానుల కోసం డిష్ టీవీ ప్రత్యేకంగా 'స్పోర్ట్స్ ఆల్వేస్-ఆన్' అనే సరికొత్త ఫీచర్‌ను పరిచయం చేసింది. దీని ద్వారా కస్టమర్ల రీచార్జ్ గడువు ముగిసినా లేదా తాత్కాలికంగా సేవలలో అంతరాయం ఏర్పడినా.. ముఖ్యమైన క్రీడా ప్రసారాలు నిలిచిపోకుండా నిరంతరాయంగా వీక్షించవచ్చు.ఈ సందర్భంగా డిష్ టీవీ ఇండియా లిమిటెడ్ సీఈఓ మనోజ్ దోభాల్ మాట్లాడుతూ, దక్షిణ భారతదేశం తమకు అత్యంత కీలకమైన మార్కెట్ అని, ఇక్కడి కుటుంబాల వీక్షణ అలవాట్లను దృష్టిలో ఉంచుకునే ఈ బడ్జెట్ ఫ్రెండ్లీ ప్యాకేజీలను తెచ్చామని తెలిపారు. నాణ్యమైన కంటెంట్‌ను, నిరంతరాయ సేవలను తక్కువ ధరలోనే అందించడం ద్వారా దక్షిణ భారత మార్కెట్లో తమ స్థానాన్ని మరింత పటిష్టం చేసుకోనున్నట్లు చీఫ్ రెవెన్యూ ఆఫీసర్ సుఖ్‌ప్రీత్ సింగ్ ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

# జిల్లా ఎస్పీ సునీతారెడ్డిని కలిసిన అదనపు ఎస్పీ రాజేష్ మీన




## ప్రజా సేవలో పోలీస్ శాఖ జిల్లా ఎస్పీ

**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా నూతన అదనపు ఎస్పీ బాధ్యతలు తీసుకున్న రాజేష్ మీన వనపర్తి జిల్లా ఎస్పీ సునీతరెడ్డని మర్యాద పూర్వకంగా కలిశారు అదనపు ఎస్పీ రాజేష్ మీన మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ని కలిసి పూల మొక్కను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.వనపర్తి జిల్లాలో యువ ఐ పీ ఎస్ అధికారిగా అదనపు ఎస్పీ రాజేష్ మీన బాధ్యతలు చేపట్టడం పట్ల అభినందించారు ప్రజాసేవ పట్ల జిల్లా పోలీసు శాఖకు మరింత బలాన్ని చేకూరుస్తారని ఎస్పీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# అక్రమ గుడుంబా స్థావరలపై ఎక్సైజ్ శాఖ,పోలీస్ ల మెరుపు దాడులు



## ధ్వంసం చేసి 2500 లీటర్ల గుడుంబా పానకం

**మంచిర్యాల, నేటిధాత్రి:** రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో అక్రమ గుడుంబా తయారీ కేంద్రంపై పోలీసులు,ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా మంగళవారం ప్రత్యేక దాడులు నిర్వహించారు.చెన్నూర్ పరిధిలో నీల్వాయి ఎస్సై ఆధ్వర్యంలో, చెన్నూర్ రూరల్ సీఐ కృష్ణ సమక్షంలో చెన్నూర్,బెల్లంపల్లి ఎక్సైజ్ అధికారులతో కలిసి బుయ్యారం గ్రామంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.గ్రామ పరిసర ప్రాంతాల్లో గుర్తించిన 30 గుడుంబా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి,సుమారుగా 2500 లీటర్ల పులియపెట్టిన బెల్లం పానకం ను 25 డ్రమ్ములను స్వాధీనం చేసుకొని సంఘటన స్థలంలోనే బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు.అనంతరం అధికారులు గ్రామస్తులతో సమావేశమై అక్రమంగా గుడుంబా తయారీ,విక్రయం చేయడం చట్టరీత్యా నేరమని అవగాహన కల్పించారు.గుడుంబా తయారీ లేదా విక్రయంలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ప్రజలు అక్రమ మద్యం తయారీ వినియోగానికి దూరంగా ఉండాలని,గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని అధికారులు సూచించారు.ఈ ప్రత్యేక డ్రైవ్ లో పోలీస్,ఎక్సైజ్ శాఖలకు చెందిన సుమారు 40 మంది అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా పశువులను తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు

## మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్



**మంచిర్యాల, నేటిధాత్రి:** అక్రమంగా పశువులను తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ రాబోయే బక్రీద్ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలను పటిష్ఠంగా అమలు చేయడంలో భాగంగా అక్రమంగా పశువులను తరలించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాపన్‌పల్లి వద్ద ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను డీసీపీ సందర్శించి,అక్కడ అమలులో ఉన్న భద్రతా చర్యలను పరిశీలించారు.విధుల్లో ఉన్న అధికారులు,సిబ్బందికి పలు సూచనలు,ఆదేశాలు జారీ చేశారు.డీసీపీ మాట్లాడుతూ ఇతర శాఖల అధికారులతో సమన్వయంతో అక్రమ జంతు రవాణాను అరికట్టేందుకు పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపడుతోందని తెలిపారు.జిల్లావ్యాప్తంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని,ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని పశువుల సంతలు,చెక్ పోస్టుల పనితీరుపై ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.జిల్లాలో ఎక్కడైనా చట్టవిరుద్ధంగా ఆవులు,దూడలను అక్రమంగా రవాణా చేయడం, వధించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి జరిగే జంతువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్ పోస్టుల వద్ద 24 గంటల నిఘా కొనసాగుతోందని తెలిపారు.చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా పశువులను తరలించే వారిపై ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనుమానాస్పద కార్యకలాపాలు, పశువుల అక్రమ రవాణా గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.పండుగల సమయంలో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి వెంకటేశ్వర్లు,కోటపల్లి ఎస్సై రాజశేఖర్,భీమారం ఎస్సై రాజేందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన సహకార సంస్థలో చిరుద్యోగిదే హల్చల్

## కంప్యూటర్ ఆపరేటరే మేనేజర్ గా వ్యవహారం.....ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ.....



**మహాదేవపూర్, నేటిధాత్రి:** మండల కేంద్రంలో ఉన్న గిరిజన సహకార సంస్థలో పనిచేస్తున్న ఓ థర్డ్ పార్టీ ఉద్యోగి కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నతను షాడో మేనేజర్ గా వ్యవహరిస్తూ హల్చల్ చేస్తున్నాడని మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ ఆరోపించారు. ఇతని అక్రమాలు అవినీతిపై తక్షణం విచారణ జరిపి ఇతర నుండి తొలగించాలని



అన్న విధంగా వ్యవహరించడం పై కూడా విచారణ చేపట్టి తక్షణమే విధుల నుండి తొలగించాలని, పిఓ విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు డిమాండ్ చేశారు.

ఆయన డిమాండ్ చేశారు. గిరిజన సహకార సంస్థకు మేనేజను నియమించకపోవడంతో ఏటునాగారంలోని డిఎం ఇన్చార్జిగా వ్యవహరిస్తుండగానే ఇందుకు కారణం. బియ్యం పూర్తిగా ఇతనిపై ఆధారపడడంతో అవినీతి అక్రమాలకు హద్దు లేకుండా పోయింది. మండల కేంద్రంలో గిరిజన సహకార సంస్థలో డిఆర్సి పాయింట్, ఏం ఎల్ ఎస్ పాయింట్, గ్యాస్ పంపిణీ గోదాం నిర్వహణ ఇతడు చెప్పినట్లే జరగాలి. వీటి నిర్వహణలో ఈ కాంట్రాక్టు ఉద్యోగి దూరుతూ అక్రమాలు చేస్తున్నట్టుగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆరోపించారు.ఈ కంప్యూటర్ ఆపరేటర్ అన్ని అక్రమాలకు కేరాఫ్ మారి ప్రతి దాంట్లో కమిషన్ డిమాండ్ చేస్తూ దందా నడిపిస్తున్నాడు. ఆ ఉద్యోగి కి నచ్చకుంటే ప్రభుత్వ ఉద్యోగులైన వారిని సైతం బ్లాక్ మెయిల్ చేసి అయిన దారిలోకి తెచ్చుకుంటాడని ఇతనిపై ఉన్నత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు లేని అధికారం ఈ థర్డ్ పార్టీ ఉద్యోగికి ఎవరు అధికారం ఇచ్చారని ప్రశ్నించారు. ఎన్నో సంవత్సరాలుగా తిష్ట వేసి పాతుకుపోయిన ఈ బాగోతం బయటికి రావాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు డిమాండ్ చేశారు. కంప్యూటర్ ఆపరేటర్ చాలామందిని మానసికంగా ఇబ్బంది పెట్టడమే కాకుండా తాను చెప్పింది వేదం

# ఎన్ని జన్మలెత్తినా అమ్మ రుణం తీర్చలేము




## అమ్మ ప్రేమను వెలకట్టలేము

**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** మొగుళ్ళపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో తిరుమలాపూర్ గ్రామానికి చెందిన వర్ధమాన గేయ రచయిత దాసారపు నరేష్ రచించిన పురిటి నొప్పులు పోస్టర్ ఆవిష్కరణ మండల తహసీల్దార్ జాలి సునీత గారి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం మాట్లాడుతూ ఈ గేయాన్ని ఆలపించిన అంకుశాపూర్ గ్రామానికి చెందిన జీడి అనితను అభినందిస్తూ సామాజిక చైతన్య గీతాలు ఇంకా ఎన్నో పాడాలని, మంచి పేరు తెచ్చుకోవాలని అమ్మ ప్రేమను వెలకట్టలేమనీ, ఎన్ని జన్మలెత్తినా అమ్మ రుణం తీర్చలేమని, తన మనసు ఆకాశమనీ, కన్నతల్లి ప్రేమను మరువద్దని, జీవితాంతం అమ్మను కంటి రెప్పల కాపాడుకోవాలని ప్రతిరోజు అమ్మను ప్రేమించాలని మరియు పూజించాలని, పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు మంగళపెల్లి శ్రీనివాస్, ఏంఆర్పిఎస్ సీనియర్ నాయకులు నిమ్మల భద్రయ్య ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మంద సాంబయ్య,డీలర్ల జిల్లా కార్యదర్శి గంగాదార్ రాజు, ఏం ఆర్పిఎస్ మండల నాయకులు,జీడి సంపత్ ,గాయకులు పుల్ల ప్రతాప్ కార్యాలయ తదితరులు పాల్గొన్నారు

# మృతురాలు కుటుంబాని పరామర్శించిన వంటేర్ ప్రతాప్ రెడ్డి



**సిద్దిపేట, నేటిధాత్రి:** సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ కు చెందిన రాయపోల్ రాధిక గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మంగళవారం మృతురాలి నివాసానికి చేరుకుని, ఆమె భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాధిక పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబానికి ఈ శోకం నుండి కోలుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.ఇందులో పాల్గొన్నవారు చిన్ననాటి మిత్రులైన సురేష్ గౌడ్ మహేష్ బ్రహ్మచారి నవీ న్ వెంకట్ రెడ్డి స్వప్న రాణి శైలజ తదితరులు ఉన్నారు

# ఉత్తరాది చీడ.. తెలంగాణ విద్యకు పీడ!

## పుట్ట గొడుగుల్లా వెలుస్తున్న ఉత్తరాది విద్యా సంస్థలు!




- తెలంగాణ విద్యా సంస్థలను కాబలిస్తున్న ఉత్తరాది సంస్థలు!
- హంగు అర్భాటలతో ఏర్పాటు చేస్తున్నారు.
- తెలంగాణ విద్యను కమ్మేస్తున్నారు.
- తెలంగాణ విద్యా సంస్థలకు సమాధి కడుతున్నారు.
- లక్షలకు లక్షల ఫిజులు వసూలు చేస్తున్నారు.
- చిత్ర, విచిత్రమైన పేర్లు పెడుతున్నారు.
- ఆకర్షనీయమైన పేర్లతో ఆకట్టు కుంటున్నారు.
- తెలంగాణ విద్యా వంతులు స్కూల్ పెట్టుకోవాలన్నా సవాలక్ష ప్రశ్నలు!
- గతంలో తెలంగాణ కు చెందిన విద్యా సంస్థలకు తోకలు తగిలించొద్దన్నారు.




- స్కూల్ అని మాత్రమే ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.
- స్కూల్స్ పేరులో టెక్నో లాంటి పేర్లపై అభ్యంతరం తెలిపారు.
- ఇప్పుడు ఉత్తరాదికి చెందిన విద్యా సంస్థలు విచిత్రమైన పేర్లు పెడుతున్నారు.
- పైగా టీచర్లు గా ఉత్తరాది వాళ్లనే తీసుకుంటున్నారు.
- తెలంగాణ వాళ్లకు అవకాశం కల్పించడం లేదు.







## చదివేది తెలంగాణ విద్యార్థులు.. చదువు చెప్పేది ఉత్తరాది వాళ్ళు!










## మాతృ బాషను లేకుండా చేసే కుట్రలో ఇది కూడా ఒక భాగమే!

- ఒకప్పుడు విద్యా వ్యవస్థలో సౌత్ ఇండియా నెంబర్ వన్.
- ఇప్పటికి ఉత్తరాదిలో నిరక్ష రాస్యత ఎక్కువ.
- అలాంటి రాష్ట్రాల నుంచి వచ్చి స్కూల్స్ పెడుతున్నారు!
- ఇప్పటికే అన్ని వ్యాపారాలలో దూరిపోయారు.
- తెలంగాణ వ్యాపారులను బికారీలను చేస్తున్నారు.
- ఇప్పుడు తెలంగాణ విద్యా సంస్థల మీద పడ్డారు.

## తెలంగాణ ను సర్వ నాశనం చేసే దాకా వదిలిపెట్టేలా లేరు

**హైదరాబాద్, నేటిధాత్రి:** చిన్నప్పుడు పుస్తకాలలో ఆర్యుల దండయాత్ర అనే పాఠాలు అందరూ చదువుకున్నారు. ఇప్పుడు అదే ఉత్తర భారతం నుంచి వ్యాపారం ముసుగులో అనేక మంది వస్తున్నారు. వ్యాపార సామ్రాజ్యాలు విస్తరిస్తున్నారు. అన్ని రకాల వ్యాపారాలలో స్ధానిక వ్యాపారాలకు స్ధానం లేకుండా చేస్తున్నారు. మన రాజ్యాంగం కల్పించిన హక్కుల పరంగా ఎవరు ఎక్కడైనా నివాసం వుండొచ్చు. ఎక్కడైనా వ్యాపారం చేసుకునే స్వేచ్ఛ వుంది. కాని వ్యాపారం ముసుగులో స్ధానిక ప్రజలకు ఉపాది లేకండా చేయడాన్ని రాజ్యాంగం కూడా స్వాగతించదు. ఇది ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలకు పెద్ద గుదిబండలుగా మారిపోతున్నాయి. ఇప్పటికే దాదాపు అన్ని రకాల వ్యాపారాలతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి చేరారు. ఎవరి ఉపాది వారిదే అన్న ధోరణి అందరూ కనబర్చారు. కాని కొన్ని మౌలికమైన రంగాలు ప్రత్యేంగా వుంటాయి. అందులో విద్య అనేది అత్యంత ప్రతిష్టాత్మకమైంది. ముందు టీ స్టాల్స్‌తో మొదలైన ఉత్తరాది రాష్ట్రాల వ్యాపారులు కార్పోరేట్ వ్యాపారాలను శాసించే స్ధాయికి ఎదిగారు. అలా చిన్నగా బట్టల దుకాణాలు మొదలు పెట్టిన వారు ఇప్పుడు తెలంగాణలో వ్యాపారాలను తెలంగాణ వారికి అందకుండా కబలించేశారు. ఆ వ్యాపారాలలో తెలంగాణకు చెందిన వ్యక్తులకు కనీస ఉపాది కూడా అందకుండా చేస్తున్నారు. వారి మనుషులనే తెచ్చుకుంటున్నారు.న వారి ప్రాంతాల ప్రజలకు ఉపాది కల్పిస్తున్నారు. తెలంగాణ యువత వలసలు పోయే పరిస్ధితి తీసుకొస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉత్తరాధి రాష్ట్రాలకు చెందిన ఎంతో మంది వచ్చి చేరి కొన్ని లక్షల కిరాణ దుకాణాలు పెట్టేశారు. నగరంలో ఏ వీదిలో చూసినా వాళ్లే కనిపిస్తున్నారు. వారి సిండికెట్ వ్యాపారంలో నాసి రకం సరుకులు ప్రజలకు అంటగడుతున్నారు. అవి కూడా అనేకం వెలుగులోకి వచ్చాయి. ఇక సెల్ ఫోన్‌ల దుకాణాలకు లెక్కే లేదు. ప్రతి చిన్న చిన్న పట్టణంలోనూ సెల్‌ఫోన్ దుకాణాలు పదులు, వందల సంఖ్యలో ఏర్పాటు చేశారు. తెలంగాణ వ్యక్తులకు ఉపాది లేకుండా చేశారు. చిన్న హెూటళ్ల నుంచి మొదలు పెద్ద పెద్ద హెూటళ్లు ఏర్పాటు చేసుకున్నారు. గృహ నిర్మాణంలో రంగంలో దూరిపోయారు. ఇంటికి అవసరమైన అన్ని రకాల వస్తువుల సరఫరాకు చెందిన షాపులను విచ్చలవిడిగా ఏర్పాటు చేసుకున్నారు. ఎక్కడ చూసినా వాళ్లే కనిపిస్తున్నారు. ఇక బంగారం దుకాణాల గురించి ప్రత్యేకంగా చెప్పేదేమీ లేదు. ఎక్కడ చూసినా బంగారం షాపులు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వ్యక్తులవే వున్నాయి. వైద్య సేవల ముసుగులో ఇప్పటికే అనేక ఆసుపత్రులు ఏర్పాటు చేశారు. కంటి ఆపరేషన్లకు చెందిన కొన్ని ఆసుపత్రులు తెలంగాణలోని ప్రతి చిన్న పట్టణంలోనూ ఏర్పాటు చేశారు. ఇలా వైద్య రంగాన్ని కూడా పూర్తిగా ఆక్రమించారు. కాకపోతే ఒక్క విద్యారంగంలోకి వాళ్లు ప్రవేశించడం లేదన్న ధైర్యం వుండేది. కాని ఇప్పుడు ఆ రంగంలోనూ ప్రవేశించారు. అతి తక్కువ సమయంలో తెలంగాణలోని అన్ని జిల్లాలలోతోపాటు, హైదరబాద్‌లో అనేక స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఇంకా వెలుస్తూనే వున్నాయి. పుట్టగొడుగుల్లా విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తున్నారు. పైగా అందులో ఉపాధ్యాయలను, ఇతర సిబ్బందిని కూడా పూర్తిగా ఉత్తరాదికి చెందిన వాళ్లనే నియమించుకుం టున్నారు. ఉత్తరాది రాష్ట్రాలలో విద్యా వ్యవస్థ ఎలా వుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. దేశంలో బిహార్ రాష్ట్రం అక్షరాస్యతలో,పేదరికంలో అట్టడుగు స్ధాయిలో వుంది. అలాగే ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, నుంచి మహారాష్ట్ర , ఒరిస్సా, అస్సాం, చత్తీస్‌ఘడ్ ఇలా చెప్పుకుంటూ అన్ని రాష్ట్రాలలోనూ సరైన విద్యా వ్యవస్థ లేదు. కాని ఆది నుంచి దక్షిణాదిన బలమైన విద్యా వ్యవస్ధలు వున్నాయి. అక్షరాస్యతలో మూడు, నాలుగు దశాబ్దాల క్రితమే సంపూర్ణ అక్షరాస్యత గ్రామాలు తెలంగాణలో అనేకం వున్నాయి. కేరళ రాష్ట్రం కొన్ని దశాబ్దాల క్రితమే మొత్తం రాష్ట్రమే సంపూర్ణ అక్షరాస్యత రాష్ట్రంగా అవతరించింది. అలాంటి దక్షిణాది రాష్ట్రాలలో ఉత్తరాది వాళ్లు విద్యా సంస్థలు ఏర్పాటు చేయడం అంటే పరిస్ధితి ఏలా వుందోఅర్ధం చేసుకోవచ్చు. అన్ని రకాల వ్యాపారాల లాగానే విద్యను కూడా పూర్తిగా వ్యాపారంగా మార్చడంలో భాగంగానే ఇలా ఉత్తరాదికి చెందిన వాళ్లు వచ్చి స్కూళ్లు పెడుతున్నారు. ఇప్పటికే కొన్ని ప్రైవేటు యూనివర్సిటీలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాగే వదిలేస్తే ప్రాదమిక, మాధ్యమిక విద్యలతోపాటు, పూర్తిగా ఉన్నత విద్యలలోనూ ఉత్తరాది సంస్థలు పుట్టగొడుగుల్లా వస్తాయి. తెలంగాణకు చెందిన చిన్న, చితకా స్కూళ్లు, కాలేజీలే కాదు, పెద్ద పెద్ద కార్పోరేట్ విద్యా సంస్థలు కూడా భవిష్యత్తులో మనుగడ లేకుండా పోతాయి. తెలంగాణలో ఇప్పటికే కొన్ని కార్పోరేట్ కాలేజీల మూలంగా అనేక చిన్న చితకా లోకల్ కాలేజీలు మూతపడ్డాయి. అందులో పనిచేసే అధ్యాపకులు జీవితాలు వీధినపడ్డాయి. కాలేజీలు ఏర్పాటు చేసిన యాజమన్యానాలు అప్పుల పాలయ్యాయి. వాళ్లు కూడా ఉపాది లేకుండా పోయారు. తెలంగాణలో అనేక స్ధానిక స్కూళ్లు కూడా కొన్ని వేలల్లో కార్పోరేట్ స్కూళ్ల పుణ్యమా అని మూతపడ్డాయి. ఇప్పుడు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన కార్పోరేట్ విద్యా సంస్ధలు కూడా ఉత్తరాధి వాళ్లకు చెందిన విద్యా సంస్థల మూలంగా కనుమరుగయ్యే కాలం తరుముకొస్తోంది. ఒకప్పుడు తెలంగాణలో స్కూళ్లపేర్లకు ముందు వెనుకు ఏవైనా తోకలు తగిలిస్తే ప్రభుత్వాలు కొరడా ఝులిపించాయి. కేవలం ప్రైవేటు స్కూల్ అని మాత్రమే పేరుండాలని ఆదేశాలు జారీ చేశాయి. ఆ సమయంలో కొన్ని స్కూళ్లకు టెక్నో స్కూల్స్ అంటూ కొన్ని రకాల పేర్లను జత చేసేవారు. ప్రభుత్వ ఆదేశాలతో కార్పోరేట్ స్కూళ్లు కూడా ఆ పేర్లను తొలగించాయి. కాని ఇప్పుడు ఉత్తరాది నుంచి వచ్చిన వాళ్లు పెడుతున్న పేర్లు ఎవరికీ అర్ధమయ్యేలా లేవు. అసలు వాటి అర్ధమేమిటో కూడా తెలియకుండా వుంటున్నాయి. ఆ పేర్లు ఏ రాష్ట్రానికిచెందిన అర్ధాలతో ముడి పడి వున్నాయో కూడా తెలియకుండా వుంటున్నాయి. కాకపోతే ఆకర్షణీయంగా వుండేలా పేర్లు పెడుతున్నారు. పెద్ద పెద్ద అపార్టుమెంట్లలో ఏర్పాటు చేస్తున్నారు. స్కూల్ అంటే ఎలా వుండాలో అనేదానికి కొన్ని ప్రత్యేకమైన నిబంధనలున్నాయి. స్కూల్ నిర్మాణం ఖచ్చితంగా అర్ద చంద్రాకారాంలో మాత్రమే నిర్మాణమై వుండాలి. క్రమేనా అపార్టుమెంటు కల్చర్ రావడంతో అలా నిర్మాణాలకు తావు లేకుండా పోయింది. తరగతి గదులకు వెలుతురు, గాలి సమృద్దిగా రావాలి. ప్రతి స్కూల్‌కు ఆట స్ధలం వుండాలి. ఇలా కొన్ని ఖచ్చితమైన నిబంధనలున్నాయి. ప్రతి గ్రామంలోనూ ప్రభుత్వ స్కూళ్ల నిర్మాణం ఇప్పటికీ అలాగే జరుగుతంది. కొత్తగా ఉత్తరాదికి చెందిన విద్యా సంస్ధలు అద్దాల మేడల్లా ఆకర్షణీయంగా తయారు చేస్తున్నారు. చిత్ర విచిత్రాల పేర్లు పెడుతున్నారు. అయినా తెలంగాణ విద్యాశాఖ కండ్లు మూసుకుంటోంది. అసలు అలాంటి పేర్లను ఎలా విద్యాశాఖ ఎలా అనుమతినిస్తుందనేది ఎవరూ పట్టించుకోవడం లేదు. విద్యార్ది సంఘాలు కూడ దానిపై దృష్టిపెట్టడం లేదు. తెలంగాణ విద్యావంతులు కూడా ఇప్పటి వరకు స్పందించడం లేదు. తెలంగాణకు చెందిన వ్యక్తులు స్కూల్, కాలేజీ ఏర్పాటు చేసుకోవాలంటే సవాలక్ష ప్రశ్నలు వేస్తారు. అనుమతుల్లో అనేక తికమకలు పెడుతుంటారు. కాని ఉత్తరాదికి చెందిన వారికి ఎలా అనుమతులు ఇస్తున్నారు? పైగా తెలంగాణలో ఉత్తరాది వాళ్లు ఏర్పాటు చేస్తున్న స్కూళ్లలో, కాలేజీల్లో స్ధానికులకు అవకాశాలు కల్పించడం లేదు. ప్యూన్ నుంచి ప్రిన్సిపల్ దాకా అందరూ ఉత్తరాదికి చెందిన వాళ్లే ఉద్యోగాలు చేస్తున్నారు. ఇలాంటి విద్యా సంస్ధలు విస్తరిస్తే తెలంగాణలో స్ధానికుల స్కూళ్లు, కాలేజీలే కాదు, ఇప్పుడు గుత్తాధిపత్యం వహిస్తున్న కార్పోరేట్ కాలేజీలు కూడా బిచాణ ఎత్తేయడం ఖాయమే అవుతుంది. ఇక చిన్నా చితక కాలేజీలు, స్కూళ్లు పూర్తిగా మాయమైపోతాయి. విద్యా సంస్ధల ముసుగులోస్ధానిక బాషలను బొంద పెట్టే కుట్రలో కూడా ఇవి భాగమైపోయే ప్రమాదముంది. ఇప్పటికే తెలంగాణ రాజదాని హైదరాబాద్‌లో తెలుగు రాసే వాళ్లు కరువౌతున్నారు. తెలుగు మాట్లాడడమే నామూషీగా ఫీల్ అవుతున్నారు. ఇదే కొనసాగితే కొంత కాలం పోతే తెలంగాణలో తెలుగు కనుమరుగయ్యే ప్రమాదం లేకేపోలేదు. తెలంగాణ విద్యాసంస్ధలకు మరణ శాసనం కాక తప్పదు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి





May
20
మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444
Happy Birthday
డా॥ రోహిన్ రెడ్డి గారికి
పుట్టినరోజు శుభాకాంక్షలు
Best Wishes From Netidhathri
మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999




నేటిధాత్రి 9
NETI DHATHRI
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు
ఆహ్వానం
పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.
"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....
NETI DHATHRI 9
మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444
మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999
సంప్రదించవలసిన చిరునామా..
Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# బరువు తగ్గేందుకు ఉపకరించే పానీయాలివే..!

ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌కు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతున్నది. అయితే భోజన సమయాల మధ్య విరామంలో నిర్దిష్ట పానీయాలను తీసుకోవడం ద్వారా జీవక్రియల వేగం పెరిగి, ఆకలి తగ్గించడంతో పాటు హైడ్రేషన్ లెవెల్స్ సరిగ్గా మెయింటెన్ చేసేందుకు ఉపకరిస్తుంది. ఈ డ్రింక్స్‌తో బరువు తగ్గే ప్రక్రియ కూడా సులభతరమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌ను అనుసరిస్తూనే ఈ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బరువు తగ్గడంతో పాటు పలు ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చు. జీవక్రియలు వేగం పుంజుకునేందుకు తగినంత నీరు తీసుకోవడం తప్పనిసరి. నీరు అధికంగా తీసుకోవడం ద్వారా ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉండటంతో అతిగా తినేందుకు మొగ్గుచూపరు. ఇక కెటచిన్స్, కేఫిన్ వంటి మెటబాలిజం ప్రేరేపించి, కొవ్వును కరిగించే పదార్ధాలు పుష్కలంగా ఉండే గ్రీన్ టీ శరీరానికి మేలు చేస్తుంది.

మీల్స్ మధ్య గ్రీన్ టీ తీసుకోవడం ద్వారా బరువు తగ్గవచ్చు. ఇక బ్లాక్ కాఫీ షుగర్, క్రీమ్ లేకుండా తీసుకుంటే తక్కువ క్యాలరీలు, కేఫిన్ అధికంగా ఉండటం వల్ల మెటబాలిజం మెరుగై బరువు తగ్గేందుకు ఉపకరిస్తుంది. తక్షణ శక్తినిచ్చే కొబ్బరి నీళ్లు కూడా బరువు తగ్గేందుకు, మెటబాలిజం వేగం పుంజుకునేందుకు ఉపకరిస్తాయి. ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్ అనుసరించే సమయంలో తీసుకోవాల్సిన పానీయాల విషయానికి వస్తే..

**వాటర్‌జి**
**గ్రీన్ టీ**
**బ్లాక్ కాఫీ**
**వాటర్ సైడర్ వినిగర్ వాటర్**
**హెర్బల్ టీ**
**ఎలక్ట్రోలైట్ వాటర్**
**కొబ్బరి నీరు**
**లెమన్ వాటర్**





## పిల్లల్లో మైగ్రేన్ నివారణ ఇలా

మైగ్రేన్ (పార్శ్వపునొప్పి) చిన్నపిల్లలకు ఓ సవాలు లాంటిది. పార్శ్వపునొప్పి కారణంగా బడి వేళల్లో పిల్లలు చాలా ఇబ్బందిపడతారు. తరగతిలో ఏకాగ్రత కుదరదు. మూడ్ పాడైపోతుంది. దీన్ని తట్టుకోవడం పిల్లలకు తలకుమించిన పనైపోతుంది. కొన్ని చిట్కాలను అనుసరిస్తే పిల్లలు మైగ్రేన్ బాధ, అసౌకర్యం నుంచి తప్పించుకోవచ్చు.

కారణాలు గుర్తించాలి

మైగ్రేన్ కొన్ని ప్రత్యేకమైన కారణాల వల్ల వస్తుంది. తీవ్రమైన కాంతి, పెద్ద శబ్దాలు, శరీరంలో డీహైడ్రేషన్ వంటివాటితోపాటు చాక్లెట్లు, ప్రాసెస్ చేసిన పదార్థాలతో తయారుచేసిన స్నాక్స్ లాంటివీ కారణం కావొచ్చు. వీటిని గుర్తించి తగినచర్యలు తీసుకోవాలి. తీవ్రమైన కాంతినిచ్చే బల్బులకు దూరంగా కూర్చోవడం, తక్కువ శబ్దం వచ్చేలా పరిసరాలను మార్చుకోవడంతో బడి వేళల్లో మైగ్రేన్ ముప్పును తగ్గించుకోవచ్చు.

### తగినంత హైడ్రేషన్

పిల్లలు తరగతులు, ఆటల్లో పడిపోయి సరిగ్గా నీళ్లు తాగడం మర్చిపోతారు. కాబట్టి బడికి వెళ్లేటప్పుడు నీళ్లసీసా వెంట తీసుకెళ్లమని గుర్తుచేయాలి. రోజులో తరచుగా నీళ్లు తాగుతూ ఉండమని సూచించాలి. బడిలో కూడా నీళ్లు తాగడానికి విరామం ఇవ్వాలి. శరీరంలో తగినంత హైడ్రేషన్ ఉంటే తలనొప్పికి ఆస్కారం ఉండదు.

### విరామం తీసుకోవాలి

తలనొప్పిగా అనిపించినప్పుడు పిల్లలు కాసేపు విరామం తీసుకోవాలి. నిశ్శబ్దంగా ఉండే ప్రదేశంలో కూర్చోవాలి. నొప్పి పోయేవరకు కండ్లకు విశ్రాంతినివ్వాలి.

### ఉపశమన పద్ధతులు

మైగ్రేన్స్‌కు ఒత్తిడి కూడా ఓ కారణమే. బళ్లలో కూడా పిల్లలకు ఒత్తిడి వాతావరణం ఉంటుంది. కాబట్టి, గట్టిగా గాలి పీల్చుకోవడం, విజువలైజ్ చేసుకోవడం లాంటి వ్యాయామాలను పిల్లలు చేస్తూ ఉండాలి. దీంతో ఒత్తిడి కాస్త తగ్గిపోతుంది. తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

### ఆరోగ్యకరమైన స్నాక్స్

తిండి సరిగ్గా తినకపోవడం, చక్కెరలు ఉన్న ఆహారం, ప్రాసెస్డ్ చిరుతిండ్లు కూడా మైగ్రేన్‌కు దారితీస్తాయి. అందుకని పిల్లలకు ఆరోగ్యకరమైన పోషకాలతో కూడిన ఆహారాన్నే పెట్టాలి. మెగ్నీషియం పుష్కలంగా ఉండే గింజలు, ఆకుకూరలు లాంటివి మైగ్రేన్‌ను నివారిస్తాయి. మంచి ఆహారాన్ని నియమిత వేళల్లో తీసుకుంటే తలనొప్పి ముప్పు తగ్గిపోతుంది.



## శనగలకు శాస్త్రీయత ఏమిటి?

హలో మేడం. మొలకెత్తిన శనగలను శ్రావణ మాసంలో వాయనంగా ఇస్తారు. వర్షాకాలం, వేడుకలు నోములు ఎక్కువగా ఉండే ఈ సమయంలో వీటిని పంచడం, తినడం వెనుక ఏమైనా శాస్త్రీయత ఉందంటారా! ఈ సమయంలో ఇలా శనగలు తినడం ఆరోగ్యాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుంది.

**ఓ పాఠకురాలు**

వానకాలంలో వ్యాధులు త్వరగా వ్యాపిస్తాయి. అపరిశుభ్ర వాతావరణం వల్ల ఆహారం త్వరగా కలుషితం అవుతుంది. ముఖ్యంగా మాంసాహారంతో ఈ సమస్య ఎక్కువ. బహుశా అందుకే ఈ పూజల కాలంలో దీన్ని దూరం పెట్టమని పెద్దలు చెప్పి ఉంటారు. చాతుర్మాస్య దీక్షల్లో భాగంగా ఒక నెల ఆకుకూరలు, ఒక నెల పాల పదార్థాలు%ౌ% ఇలా కొన్నిటిని నిషేధించడంలోనూ ఇదే మూలంగా చెప్పొచ్చు. ఎందుకంటే వానకాలం ఆకుకూరలు కూడా బాగా కలుషితం అవుతాయి. నేలకు తక్కువ ఎత్తులో ఉండే వీటి ఆకులు ఎక్కడెక్కడి నుంచో కొట్టుకొచ్చే వాన నీళ్లలో మునుగుతుంటాయి. ఇది ప్రమాదం కలిగించే విషయం. ఇక, సాధారణంగా వానకాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. మాంసం తినం కాబట్టి, ఆ స్థానంలో శరీరానికి శాకాహార ప్రొటీన్ అందించాలి. దానికి శనగలు చక్కని పరిష్కారం.

ఇందులో మాంసకృత్తులతో పాటు, పీచు ఎక్కువగా ఉంటుంది. ఐరన్, కాల్షియం, జింక్, మెగ్నీషియంలాంటి సూక్ష్మపోషకాలూ అందుతాయి. నానబెట్టడం వల్ల ఇందులోని ఫైటిక్ యాసిడ్ స్థాయులు తగ్గిపోతాయి. మాంసకృత్తుల్ని శరీరం శోషించుకోవడాన్ని ఈ యాసిడ్ తగ్గిస్తుంది. నానబెట్టి, ఉడికించి తింటే గ్యాస్ కూడా రాదు. ముఖ్యంగా శనగలు మొలకెత్తడం వల్ల అందులోని పోషక విలువలు అధికమవుతాయి. ఇక, శ్రావణ మాసంలో పూజలు, వేడుకలు అధికంగా ఉంటాయి. ఉపవాసాలు, వేళకు తినలేకపోవడాలు కూడా ఎక్కువే కాబట్టి.. శాకాహారులకు మరింత బలాన్ని చేకూర్చేందుకు శనగలను ఆహారంలో భాగం చేశారని చెప్పొచ్చు. ఇక ఈ శనగల్ని ఎలా తిన్నా మేలే. కాస్త ఉడికించి కీర, క్యారెట్ ముక్కలు జతచేసి సలాడ్‌లాగా తినొచ్చు. లేదంటే పసుపు, జీలకర్ర, ఆవాలు, ఇంగువ, అల్లం ముద్దతో తాలింపు వేసి%ౌ% గుగ్గిళ్లు చేసుకోవచ్చు. ఈ సమయంలో అల్లం, జీలకర్ర, ఇంగువలాంటివి జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే హంగ్‌కర్డ్‌లో%ౌ% ఉడకబెట్టిన శనగలు, క్యారెట్ తురుము, బీట్‌రూట్ తురుము, జీలకర్ర పొడి, ఇంగువ, ఉప్పు, మిరియాల పొడి కలుపుకొని తిన్నా రుచిగా ఉంటుంది. ఇలా రోజుకు ఒక చిన్నకప్పు తినొచ్చు. శనగలు పొట్ట నిండిన భావనను కలిగించి, బరువు తగ్గేందుకూ సాయపడతాయి.

## రాగులు తింటే ఎన్నో లాభాలు?



రాగులు చిరు ధాన్యాలలో ఒకటి. వీటిని ఫింగర్ మిల్లెట్ అని పిలుస్తారు. రాగులలో కాల్షియం, ఐరన్ తో పాటూ బోలెడు పోషకాలు ఉంటాయి. కొన్ని ప్రాంతాలలో రాగులను రాగి సంగటి, రాగి అంబలి తయారు చేసుకుని తీసుకుంటారు. మరికొందరు రాగి రొట్టెలు, రాగి లడ్డులూ, రాగి పిండితో వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేసుకుని తింటారు. అయిచే రాగులను ఆహారంలో తీసుకుంటే కలిగే ప్రయోజనాలేంటి? తెలుసుకుంటే..

రాగులలో ఐరన్, కాల్షియం, ప్రోటీన్, భాస్వరం, అధిక ఫైబర్ ఉంటాయి. ఇది శరీరానికి ఆరోగ్యాన్ని చేకూర్చడంతో పాటూ మలబద్ధకాన్ని నివారిస్తుంది.

రాగులు సహజమైన గ్లూటెన్ ఫ్రీ ఆహారం. గ్లూటెన్ సైడ్ ఎఫెక్ట్స్ లేదా అలెర్జీ ఉన్నవారు, ఉదరకుహుర వ్యాధి ఉన్నవారు రాగులను తీసుకోవచ్చు. ఇది పోషకాల శోషణను పెంచుతుంది. పాలు తీసుకోలేని వారు రాగులు తీసుకోవండ వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. కాల్షియం, పాస్పరస్, మెగ్నీషియం ను ఇది అందిస్తుంది.

రాగులలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఈ కారణంగా ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది చక్కెరను నెమ్మదిగా రక్తప్రవాహంలోకి విడుదల చేస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న ఫీల్ ఇస్తుంది. అతిగా తినడాన్ని నియంత్రిస్తుంది.

మధుమేహం ఉన్నవారికి రాగులు చాలా అద్భుతమైన ధాన్యం. ఇందులో ఉండే ఫైబర్ కంటెంట్ కార్బోహైడ్రేట్స్ ను నెమ్మదిగా గ్రహించేలా చేస్తుంది. ఇది రక్తంలో షుగర్ లెవల్స్ బ్యాలెన్స్ గా ఉండటంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే అమైనో యాసిడ్స్ ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ నియంత్రణకు సహాయపడుతుంది.

రాగులలో పాలీఫెనాల్స్, టానిన్లు, ఫైటేట్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, మెదడు దెబ్బతినడానికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్ ను తొలగించడంలో సహాయపడతాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గించడం ద్వారా క్యాన్సర్, గుండె జబ్బులు, న్యూరోడెజెనరేటివ్ డిజార్డర్స్ వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

# ఆరోగ్యాన్ని తెంచుకు తిందాం..
# సీతాఫలంతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో!



శావణం వెళ్లింది. భాద్రపదం వచ్చింది. వినాయకుడి పాలవెల్లికి పచ్చిగా వేలాడే సీతాఫలాలు%ౌ% మళ్లీ వారానికల్లా తియ్యగా మారి నోరూరిస్తాయి. మధుర ఫలం అన్నపేరు మామిడి తర్వాత సీతాఫలానికే ఇవ్వాలన్నది ఈ పండు అభిమానుల డిమాండ్. ఇంకోమాట చెప్పాలంటే రెంటికి రెండూ మధుర ఫలాలే%ౌ% అంటారు కూడా. లోపల నలుపు తెలుపులో కనిపించే ఈ పండు ప్రయోజనాలు మాత్రం హోళీ రంగులంత వైవిధ్యం.

ఆరోగ్యం చెట్లకు కాస్తుందా%ౌ% మనం సంపాదించుకోవాలిగానీ అన్నమాట మనకు నిజమే అనిపిస్తుంది. కానీ, సీతాఫలం విషయంలో మాత్రం దీన్ని కాస్త సడలించవచ్చు. నిజంగా చెట్టుకు తెంచుకు తిని ఆరోగ్యాన్ని సంపాదించుకునేలా బోలెడు పోషకాలు



ఉన్నాయిందులో. యవ్వనంగా కనిపించేందుకు, రోగనిరోధక శక్తి పెంచుకునేందుకు, క్యాన్సర్లను నివారించేందుకు, ఒత్తిడిని చిత్తు చేసేందుకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది.

ఈ పండులో పుష్కలంగా ఉండే విటమిన్-సి, యాంటి ఆక్సిడెంట్లు చర్మాన్ని నునుపుగా యవ్వనంగా ఉంచేందుకు, చర్మ కండరాలను బిగుతుగా ఉండేలా చూసేందుకు సాయపడతాయి.

ఇందులో ఉండే విటమిన్ బి6 మూడ్ బూస్టర్‌గా ఉపయోగపడుతుంది. దిగులు, కుంగుబాటు, ఒత్తిడిలాంటి వాటిని దూరం చేస్తుంది.

ఈ ఫలంలోని పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి. ఒక కప్పు గుజ్జులో.. రోజువారీ తీసుకోవలసిన దాంట్లో 10 శాతం పొటాషియం, 6 శాతం మెగ్నీషియం ఉంటాయి. ఇవి గుండె కవాటాలను వెడల్పు చేసేందుకు తోడ్పడతాయి. దీనివల్ల అధిక రక్తపోటును నియంత్రించవచ్చు. తద్వారా గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

ఇందులో పీచు పదార్థాలు ఎక్కువ. చక్కని జీర్ణ వ్యవస్థకు ఇవి తోడ్పడుతాయి. సీతాఫలంలోని కరిగే పీచులు మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు, తద్వారా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడుతాయి.

ఈ పండులో ఉండే క్యాటచీన్, ఎపిక్యాటచీన్, ఎపిగాలో క్యాటచీన్ లాంటి ఫ్లేవనాయిడ్లు క్యాన్సర్ నివారణకు ఉపకరిస్తాయి. మూత్రాశయం, రొమ్ము, పొట్ట, పెద్దపేగు క్యాన్సర్లను నివారించడంలో బాగా సహకరిస్తాయి. ఇందులో ఉండే కారెనాయిక్ యాసిడ్ దీర్ఘకాలికంగా ఉండే వాపుల్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. క్యాన్సర్, గుండెజబ్బుల నియంత్రణలో ఉపయోగపడుతుంది.

నిండైన రంగుల్లో





సాధారణంగా మనం సీతాఫలాన్ని ఆకుపచ్చ రంగు చెక్కు, తెలుపు గుజ్జు, నలుపు గింజలతోనే చూస్తాం. కానీ ఎరుపు రంగులో ఉండే రెడ్ కస్టర్డ్ యాపిల్, ఊదా రంగులో ఉండే పర్పుల్ కస్టర్డ్ యాపిల్, నారింజ గులాబీల కలబోతగా కనిపించే పింక్ బ్లష్ రకాలు ఇందులో చూసేందుకు విభిన్నంగా కనిపిస్తాయి.

ఉష్ణమండల, సమ సీతోష్ణమండల ప్రాంతాల్లో పండే వీటి శాస్త్రీయ నామం అనోనా స్వామోసా. ఈ పండ్లను నేరుగా తినడంతో పాటు జ్యూస్‌లు, స్మూతీలు, ఐస్‌క్రీంలు, మిల్క్ షేక్‌లు, స్వీట్ల తయారీలో వాడతారు. వీటి గింజల నూనెను తలకు ఉపయోగిస్తారు. చర్మ సౌందర్య ఉత్పత్తులు, గాయాలకు రాసే పూతల తయారీలోనూ వాడతారు.

రావణుడు ఎత్తుకుపోయేటప్పుడు సీతమ్మ ధారాపాతంగా ఏడవడం వల్ల నేల మీద పడ్డ కన్నీటి బొట్ల నుంచి ఈ చెట్టు పుట్టడం వల్ల సీతాఫలం అని పిలుస్తారని ఓ జానపద కథ. వనవాస సమయంలో సీతమ్మ ఈ పండ్లను ఇష్టంగా తినడం వల్ల ఆమె పేరు వచ్చిందని మరో గాథ. చలవ చేసే స్వభావం ఉన్నది, చల్లగా ఉండే కాలంలో వచ్చేదీ కనుక శీ(సీ)తాఫలం అంటారనీ చెబుతారు.

# రోజూ ఉదయాన్నే ఓట్ మీల్ తింటే ఏం జరుగుతుంది?

### ఆహార నిపుణులు చెప్పిన నిజాలివీ..!



ఆహారం శరీరానికి శక్తి వనరు. ప్రతి ప్రాణికి ఆహారం తప్పనిసరిగా ఉండాల్సిందే. అయితే ఆరోగ్యకరమైన ఆహారంలో చాలా ఎంపికలు ఉన్నాయి. వాటిలో ఓట్ మీల్ కూడా ఒకటి. ఈ మధ్య కాలంలో డైటింగ్ చేసేవారు ఎక్కువగా ఓట్ మీల్ ను తీసుకుంటున్నారు. అయితే ఓట్ మీల్ ను ప్రతి రోజూ ఉదాయాన్నే తీసుకుంటే చాలా ప్రయోజనాలు ఉంటాయని ఆహార నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుంటే..

**పోషకాలు..**

ఓట్ మీల్ లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఫైబర్, ప్రోటీన్, ఐరన్, జింక్, మెగ్నీషియం వంటి అనేక విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి పోషణను ఇస్తాయి.

**జీర్ణశక్తి..**

ఓట్ మీల్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను సాఫీగా ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ ఓట్ మీల్ తీసుకునే వారి జీర్ణశక్తి బలంగా ఉంటుంది.



**బరువు..**

బరువు తగ్గాలని అనుకునేవారు ఓట్ మీల్ తీసుకుంటే చాలా మంచిది. ఇందులో ఉండే ఫైబర్ ఎక్కువ సేపు కడుపును నిండుగా ఉంచుతుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. ఓట్ మీల్ లో భాగంగా తీసుకునే పండ్ల వల్ల శరీరానికి అదనపు ఫైబర్, విటమిన్లు కూడా అందుతాయి. ఇవన్నీ బరువు తగ్గడంలో సహాయంగా ఉంటాయి.

**గుండె ఆరోగ్యం..**

ఓట్ మీల్ లో కరికే ఫైబర్ ఉంటుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**ఎనర్జీ..**

ఓట్ మీల్ లో కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడతాయి. ఉదయాన్నే ఓట్ మీల్ తీసుకుంటే రోజంతా ఎనర్జిటిక్ గా ఉండవచ్చు.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

## రోజూ ఒక అరటిపండును నెల రోజులు వరుసగా తినండి..



అరటి పండ్లు పోషకాహారంలో భాగంగా తీసుకుంటారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తినగలిగే పండు అరటి పండే. అరటిపండ్లలో విటమిన్-బి3, బి6, బి12 వంటి పోషకాలు ఉంటాయి. ఇవి మాత్రమే కాకుండా మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. రోజూ ఒక అరటిపండును నెల రోజులు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఊహించని ఫలితాలు ఉంటాయని, కొన్ని వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు ఆహార నిపుణులు. అవేంటో తెలుసుకుంటే..

అరటి పండును నెలరోజులు తింటే..

అరటిపండును ఒక నెలపాటు నిరంతరం తినడం వల్ల పొట్టకు చాలా ప్రయోజనం చేకూరుతుంది. ఇది జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకానికి సంబంధించిన సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

అరటిపండు బీపీని అదుపులో ఉంచుతుంది. రోజూ ఒక అరటిపండు తింటే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇది మూత్రపిండాల పనితీరును కూడా మెరుగుపరుస్తుంది.

అరటిపండు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇందులో మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి సహాయపడతాయి.

పోషకాలు..

ఒక మీడియం సైజ్ అరటిపండును రోజూ తింటే దాన్నుండి లభించే పోషకాలు కింది విధంగా ఉంటాయి.

కేలరీలు.. 105
కార్బోహైడ్రేట్స్.. 27గ్రాములు
ఫైబర్.. 3 గ్రాములు
చక్కెరలు.. 14 గ్రాములు
ప్రోటీన్.. 1గ్రాము
సోడియం.. 1.18 మి.గ్రా
పొటాషియం.. 4.22మి.గ్రా

అరటిపండులో కొవ్వులు ఏమీ ఉండవు.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

